# బీదలకు సువార్త

రచయిత

**డీన్ వాల్** (U.S.A.)

అనువాదం

**పాస్టర్ సి.హెచ్. జాన్‌వెస్లీ**

ప్రచురణ :

**బ్రదర్ సి.హెచ్. అనీల్‌కుమార్**
(శాంతినగర్, కాకినాడ)

Contact:
E-mail: aneech3@gmail.com

# బీదలకు సువార్త

రచయిత

**డీన్ వాల్** (U.S.A.)

అనువాదం

**పాస్టర్ సి.హెచ్. జాన్‌వెస్లీ**

*Published by :*

**Bro. Ch. ANIL KUMAR**
Santhi Nagar, Kakinada.

Contact:
E-mail: aneech3@gmail.com

# బీదలకు సువార్త

ఇది తక్షణమే ఆర్థికసహాయ అవసరత కలిగిన వారందరి కొరకు. మీరు నివాసము లేనివారిగాను, ఆహారము లేక ధనము, కుటుంబము మరియు స్నేహితులు లేనివారి గాను నేను భావిస్తున్నాను (మీ పరిస్థితి భాగునట్లయితే దేవుకి వందనములు).

"ప్రభువు ఆత్మ నామీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయననన్ను అభిషేకించెను. చెరలోనున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును". లూకా4:18

యేసుక్రీస్తు మిమ్ములను ప్రేమించుచున్నాడు. మరియు మీ అవసరత లన్ని తీర్చుటకు సిద్దపరచి యున్నాడు. ఇది నిజముగా మనము పంచవలసిన సువార్తయైయున్నది.

ఈవిదమైన తేలిక భోదను అనుసరించిన వారందరి యెడల ఇది పనిచేస్తుంది. ఇది ఒక పురుషుని యెడల, స్త్రీ యెడల, లేక బిడ్డయెడల ఇది పనిచేస్తుంది. ఇది ఎక్కడైన, ఎవరి ఎడలైన పనిచేస్తుంది.

దేవునికి పక్షపాతములేదు.

**రోమా 2:11**

ఇచ్చట ఉన్న ప్రతి విషయాన్ని, బైబిలు, దేవుని యొక్క లేఖనముల నుండి చూపించగలను. కాని మీకవసరమైనటువంటి ప్రాణాధార సంబంధ విషయాలను క్లుప్తంగా చూపించడానికి ప్రయత్నిస్తున్నాను.

దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండు నట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనమును, ఉపదేశించు



టకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది. 2 తిమోతి 3:16

ఇందలి వ్రాయబడిన ప్రతీవిషయము నీవు దేవుని వెంబడించు వాడవనియు, అలాగే దేవుని బిడ్డవనియు బావమిచ్చుచున్నది. కాకపోయి నట్లైతే ఇప్పుడు నీవు ఒక్కడవే ఉన్నావు కావున ఈ ప్రార్ధన నీహృదయములో చెప్పుట వలన ఇప్పుడే ఆయన బిడ్డగా అర్హుడవు కాగలవు.

దేవుడు మరణము నుండి యేసుక్రీస్తును లేపినాడని, ఆయన చని పోయిన తరువాత శాపము నుండి మరియు నాయొక్క పాపము నుండి విముక్తినిచ్చాడని నాహృదయమందు నమ్ముచున్నాను. ఇప్పుడు నేను యేసు క్రీస్తుని రక్షకునిగాను, నా ప్రభువుగాను స్వీకరిస్తున్నాను. ఇప్పుడు యేసు క్రీస్తు నాప్రభువని చెప్పుచున్నాను. తండ్రివైన దేవా నన్ను క్షమించి నీ బిడ్డగా స్వీకరించినందుకు వందనములు. దయతో నీ పరిశుద్ధాత్మతో నన్ను నింపి మరియు నీ చిత్తానుసారంగా నడిపించండి–ఆమెన్.

అదేమనగా యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీహృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. రోమా 10:9–10

ఏలయనగా నీతి కలుగునట్లు మనష్యుడు హృదయములో విశ్వా సించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామము నందు విశ్వాస ముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. యోహాను 1:12

యేసు ఆయన యొద్దకు వచ్చిన వారినందరిని అంగీకరించును. నీవు ఏమిచేసావు అనేదానిని చూడడు. ఆయన నిన్ను రక్షిస్తాడు మరియు దేవుని బిడ్డగా చేస్తాడు.

**రోమా 10:9-10**

అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు.

10 ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.

## సత్యమును నీవు తెలుసుకోవాలి

సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును. యోహాను 8:32

ఆయన మాటలో ఉన్న సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయునని యేసు వాగ్దానము చేసాడు, అయితే అబద్దాన్ని నమ్మడం అనగా నిన్ను బందకంలో ఉంచినట్టే.

సువార్త (యేసు నీ కొరకు ఏమైతే చేసాడో) నిన్ను విడిపించే శక్తి అయి ఉన్నది. (రోవా1:16)

అందువలన సాతాను యొక్క అబద్దాలను ఎత్తిచూపించడానికి నీకు సత్యమును ఇచ్చుట ద్వారా మేము ప్రారంభిస్తున్నాము. క్రైస్తవులుచే బోదించ బడుతున్న బైబిల్ వర్తమానములన్ని నిజముకాదు. అనుకోని సంఘటనలు, ఆచారాలు, అపనమ్మకమును వారు సత్యముగా తరచూ ప్రకటించుచున్నారు ఎందుకనగా వారు సాతాను యొక్క అబద్దాలలో ఉన్నారు. అందువలన ఇంతకుముందు నీకు ఏమి బోధించబడిందో దాని నుండి వత్యాసాలను కనుగొనవచ్చు. వ్రాయబడిన దేవుని మాట, బైబిలు మాత్రమే మనకు తప్పు చేయని ప్రమాణము. వారియొక్క స్దితి, బిరుదులను చూడకుండా ప్రజలు చెప్పే వాటిమీద మనము ఆధారపడలేము.



వాస్తవికముతో నీవు నమ్మకము కలిగి యుండటానికి బైబిలు నుండి ఆదారములు ఇక్కడ వ్రాయబడియున్నవి. నీ యొక్క నమ్మకములలో మార్పు నీకార్యములను, భవిష్యత్తును మారుస్తోంది. విశ్వాసమువలన ఈ కృప యందు ప్రవేశము గల వారమై (రోమా 5:2) అనగా భావము దేవుని సహాయం పొందుకోవడాని దేవుడు చెప్పిన దానిని మనము నమ్మాలి.

ఇక్కడ వ్రాయబడిన కొన్ని విషయాలు మీగత అనుభవంలో నిజముకానట్టు అగపడవచ్చు కాని నీవు ఖచ్చితముగా దేవుని యొక్క వర్తమానాన్ని అంగీకరించి మరియు అర్థం చేసుకొన్నప్పుడు ఇంతకు ముందుకంటే ఇప్పుడు వ్యత్యాసమైన ఫలితాలను నీవు కలిగియుంటావు.

ఒకవేళ ఎవరైన దేవుని మాట నుండి వచ్చే సందేశము నీయెడల పనిచేయుటలేదు అని చెప్పినట్లయితే, యేసుక్రీస్తు చెప్పిన దానిని జ్ఞాపకము తెచ్చుకొ "నీవు నమ్మినట్లయితే సమస్తము సాధ్యమే". (మార్కు9:23)

నీవు నమ్మిన దానినుండి మార్పుచెందటానికి ఇక్కడ వ్రాయబడిన ఆదారములు నీకు ఇవ్వబడుచున్నాయి. నీవునమ్మేప్రతీది నీవు తెలుసుకొనే అవకాశముగాఉంది. కనుక ఇక్కడ వ్రాయబడిన వాటిగురించి ఆలోచిస్తూ మరియు చదువుతూ ఉండాలి. మరియు సత్యమును అర్దము చేసుకోవడానికి ప్రభువు యొక్క నడిపింపును సహాయము నీవు అడాగాలి.

ఎక్కువ ప్రభావముగా పనిచేయుటకు, బైబిలు నుండి ఈ సత్యములు నీలోపలి ఆలోచనలో భాగమైయుండాలి, నీవు దేవునిని చూసే విధానము మరియు నిన్ను నీవు చుసుకొనే విధానము.

### 1. దేవుడు మంచివాడు :

దేవుడు చెడ్డవాడుకాదు. ఆయన నీకు వ్యతిరేకికాదు. ఆయన నీకు సమస్యకాదు. ఆయన నీ సమస్యలకు జవాబైయున్నాడు.

యెహోవా ఉత్తముడు, శ్రమ దినమందు ఆయన ఆశ్రయదుర్గము

తనయందు నమ్మికముంచిన వారిని ఆయన ఎరుగును. నహూము 1:7 బైబిలు తెలుపుతుంది. జరుగుచున్న ప్రతి చెడ్డ కార్యములకు ఎవరు బాధ్యులు? దేవుడుకాదు దేవుడు తప్పుచేయువాడుకాదు.

ఆయన ఆశ్రయదుర్గముగా నున్నాడు, ఆయన కార్యము సంపూర్ణము ఆయన చర్యలన్నియు న్యాయములు ఆయననిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు ఆయన నీతిపరుడు యదార్ధవంతుడు. ద్వితియోపదేశఖాండము 32:4.

దేవుడు దేనినైనను అవినీతిలేక అసంపూర్ణంగా ఎప్పుడు చేయలేదు ఆయన చేస్తున్న ప్రతీది సంపూర్ణమై ఉన్నది.

మీశత్రువులను ప్రేమించుడి.... మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు. ఆయన కృతజ్ఞత లేనివారియెడలను, దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు. లూకా 6:35

దేవుడు తన శత్రువులపట్ల ప్రేమను చూపిస్తున్నాడు.

యెహోవా దయదాక్షిణ్యములు గలవాడు, ఆయన దీర్ఘశాంతుడు, కృపాతిశయము గలవాడు. యెహోవా అందరికి ఉపకారి ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి. కీర్తన 145:8,9

దేవుడు దయదాక్షిణ్యములు మరియు కృపకనికరము గలవాడు. అందరియెడల మంచిని ఆయన కోరుచున్నాడు. మనము కలిగియున్న ప్రతీ మంచి విషయము లేక అనుభవిస్తున్నది దేవుడు మరియు ఆయన ప్రేమయే కారణము.

శ్రేష్టమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును ఆయన యందు ఏచంచలత్వామైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు. యాకోబు 1:17



దేవుడు ప్రేమస్వరూపి ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు. దేవుడు ప్రేమస్వరూపి మరియు ప్రేమ ఇచ్చుటద్వారా నిర్వచించబడుతుంది. దేవుడు మెదటగా ఇతరు మీద ఆశక్తి పెడుతున్నాడు. ఆయన స్వలాభికాదు. నీవు శ్రమపడకుండా ఉండునట్లుగా ఆయన శ్రమపడుటకు ఇష్టపడుతున్నాడు.

దేవుడు ఏమైవున్నాడో నీవు తెలుసుకొనుటకు ఇష్టపడినట్లతే యేసు క్రీస్తువైపుచూడు ఆయన దేవునిని పరిపూర్ణంగా మనకు ప్రత్యక్షపరచుచున్నాడు.

**యోహాను 1:18**

ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మునున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను.

**కీర్తన 86:5**

ప్రభువా నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు. నీకు మొఱ్ఱపెట్టివారి అందరియెడలి కృపాతిశయము గలవాడవు.

**యిర్మీయా 9:24**

అతిశయించువాడు దేనిని బట్టి అతిశయించవలెననగా, భూమిమీద కృపచూపుచూ నీతిన్యాయములు జరిగించు చున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసి కొనుటకు బట్టియే అతిశయింపవలెను. అట్టివాటిలో నేను ఆనందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

**నిర్గమ 34:6**

అతని ఎదుట యెహోవా అతని దాటివెళ్ళుచు –యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము విస్తారమైన కృపాసత్యములు గల దేవుడైన యెహోవా.

**కీర్తన 107:1**

యెహోవాదయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన కృప నిత్యముండును.

## 2. దేవుడు నమ్మకమైన వాడును ఆధారభూతుడు:

ఆయన వాక్యము మీద మనయొక్క జీవితాన్ని ఆధారము చేసుకోవడానికి స్థిరమైన పునాదిని ఆయన మనకిచ్చి యున్నాడు. ఒకటిమాత్రం సంపూర్ణంగా మార్పులేనిది. ఆఒకటి దేవుడు తానే ఎప్పుడు మార్పులేనివాడు. అందువలన దేవుని చిత్తముపట్ల మనము ఒకటి కలిగియుండాలి, నీవు దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలనుకుంటే ఆయన వాక్యంలో ఆయన ఏమి చెప్పాడో దానిని మాత్రమే చూడవలపిన అవసరతఉంది.

**కీర్తన 138:2బి**

నీ నామమంతటి కంటే నీవిచ్చిన వాక్యమును నీవు గొప్పచేసి యున్నావు. నీ కృపాసత్యములను బట్టి నీ నామమునకు కృతజ్ఞతాస్తుతులు నేను చెల్లించెదను.

ఆయన వాక్యములో దేవునియొక్క నిజాయితీని మూటకట్టి ఉంచాడు. ఆయన తనవాక్యాన్ని దాచి ఉంచకపోతే ఆయన అబద్దకుడై ఉంటాడు– మరియు అదిఎప్పటికి జరగదు.

**కీర్తన 89:34**

నా నిబంధనను నేను రద్దుపరచను, నా పెదవులగుండా బయలువెళ్లిన మాటను మార్చను.

దేవుడు తాను మాట్లాడిన మాటలను మార్పుచేయడు దేవుడు తన మాటలను ఎప్పుడు రద్దుచేయడు. దేవుడు తను ఏమిచేస్తానని చెప్పాడో ఎప్పుడు దానినే చేయును.

**సంఖ్యా 23:19**

దేవుడు అబద్దమాడుటకు ఆయన మానవుడుకాదు పశ్చత్తపపడుటకు ఆయన నరపుత్రుడుకాడు ఆయన చెప్పి చేయకుండునా ఆయన మాట ఇచ్చి స్థాపింపకుండునా.



దేవుడెప్పుడు అబద్దమాడడు. ఆయనెప్పుడు సిద్దంగానే ఉంటాడు. ఆయన మాటలాడిన ప్రతిమాట నెరవేర్చుటకు సంసిద్దుడు.

**యిర్మీయా 1:12**

యెహోవా నీవు బాగుగా కనిపెట్టితివి, నేను చెప్పిన వాక్యమును నెరవేర్చుటకు నేను ఆతురపడుచున్నాను.

**మార్కు 13:31**

ఆకాశమును భూమియు గతించునుగాని నా మాటలు గతింపవు.

దేవుని మాట నీవు నిలుచున్న భూమి మరియు ఆకాశనక్షిత్రములకంటే ఎంతో ఆధారభూతమైనది. వాటి ఫలితంగా అవి మారవచ్చును కాని దేవుడు మాటలాడిన మాటను ఎప్పుడు మార్పుచేయడు.

**2 తిమోతి 2:13**

మనము నమ్మదగని వారమైనను ఆయన నమ్మదగిన వాడుగా ఉండును. ఆయన తనస్వభావమునకు విరోధముగా ఏది చేయలేడు. ఏమిటి అనికాదు. ఆయన మాటను నెరవేర్చడానికి దేవుడు నమ్మదగినవాడు తన స్వభావమునకు ఆయన విరోదికాదు (యోహాను 14:6) ఆయన చేయ దలచినది ముందుగానే చెప్పి వేరేది చేస్తే అది ఆయనను అబద్దికునిగా చేస్తుంది. దేవుడు అబద్దికుడుకాదు.

## 3. దేవుడు నీ తండ్రియైయున్నాడు

నీవు ఒకసారి యేసును అంగీకరించిన తరువాత, దేవుడు నీకు తండ్రీ అగును (యోహాను 1:12)

2 కొరింథీ 6:18

మీకు తండ్రినైయుందును, మీరునాకు కుమారులును కుమార్తెలునై యుందునని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.

మానవులు (మరియు జంతువులు కూడా) తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచివి ఇవ్వాలని ఇష్టపడతారు.

యేసు చెప్పెను, పరలోక మందున్న మీ తండ్రి ఎంతో మంచి యీవుల నిచ్చును. (మత్త7:11)

నీ తండ్రియైన దేవుడు ఎంతో సంపన్నుడు మరియు ఈ లోకంలో ఉన్న తల్లిదండ్రుల ప్రేమకంటే ఎంతో ఎక్కువుగా నిన్ను ప్రేమిస్తున్నాడు. దేవుడు నీకుమేలు చేయనిష్టపడుచున్నాడు. దేవుడు నీవు సంతోషంగాను మరియు ఆరోగ్యంగాను ఉండాలని కోరుచున్నాడు ఆయన తనబిడ్డల యొద్దనుండి మంచిది ఏదియు వెనక్కితీసుకోడు.

నీకు తండ్రిగా ఉండుటకు ఆయన వాగ్దానం చేసియున్నాడు. దీనిఅర్థం నీకు అన్ని సిద్దపరుచుట లేక ఇచ్చుటకు ఆయన బాధ్యత వహిస్తున్నాడు నీయడల జాగ్రత్త కలిగియున్నాడు మరియు నీకు జయము కలుగునని పరిపక్వము చెందుటకు నీకు తర్ఫీదునిస్తున్నాడు.

నీవు ఉన్నదానికంటే బలమైన తండ్రిగా మరియు సామర్థ్యము గలవానిగా మరియెక్కువగా జ్ఞానము ఇచ్చువాడిగా ఆయన ఉన్నాడు. అందు వలన నీకొరకు నీవు ఏదో చేసుకొన లేనప్పుడు ఆయన నీకొరకు చేయగల సమర్దుడు.

మంచి తల్లిదండ్రులు తనబిడ్డయెడల జాగ్రత్తతీసుకుంటారు. చేయ డానికి ఏమి లేనప్పటికి కూడా – మరియు దేవుడు అలాంటి మంచి తండ్రి మాత్రమే కాదు కాని పరిపూర్ణుడు.

నీమీద ప్రభావం చూపే అన్నింటిమీద దేవుడు జాగ్రత్త కలిగియున్నాడు. నీతల వెంట్రుకలన్నియు లెక్కించు యున్నాడు (లూకా 12:7)



## 4. దేవునితో పిలువబడుట ఒక వరము:

దేవునితో మంచిగా నిలబడుట లేక సరియైనదిగా నిలువబడుట నీతియైయున్నది. ఇది మానవ "పరిపూర్ణత" అని భావం కాదు. నీవు నీతిమంతుడవు ఎందుకనగా దేవుడు నీపాపము లన్నింటిని క్షమించెను.

**2 కొరింథీ 5:19ఎ, 21**

దేవుడు వారి అపరాదములను వారిమీద మోపక క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచు.

21 ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

**తీతు 3:5**

మనము నీతిని అనుసరించిచేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశు ద్దాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షంచెను.

**రోమా 3:24**

కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విశ్వాస మూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది.

నీతి దేవుని యొద్దనుండి వచ్చు వరమైయున్నది – నీవు సంపాధించు కొన్నది లేక కష్టపడింది కాదు. దేవుడు నీవు నిర్ధోషివని తేలిగ్గా తెలియ జెప్పాడు ఎందుకనగా క్రీస్తునందు నీకున్న విశ్వాసమునుబట్టి.

**రోమా 3:22**

అది యేసుక్రీస్తు నందలి విశ్వాసములమైనదై మనమెవరమైనప్పటికి విశ్వాసముగల వారందరిపట్ల ఇది నిజమైయున్నది.

**రోమా** 10:10

ఏలయనగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయంలో విశ్వసించును.

**గలతీ 2:16**

మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడగా తీర్చబడడని యెరిగి మనము ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసమువలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచియున్నాము.

దేవునితో నిలచియుండుటకు ఒకే ఒకమార్గం ఆయన వరమును అంగీకరించుటవలననే – యేసుక్రీస్తు

**1 కొరింథీ 1:30**

అయితే ఆయనములముగా మీరు క్రీస్తు యేసునందున్నారు. దేవుడు నిన్ను క్రీస్తుతో ఏకము చేసియున్నాడు. క్రీస్తు మానలను దేవునితో నిలువ బెట్టెను. ఆయన మానలను పవిత్రులుగాను, పరిశుద్ధులుగాను మరియు మనలను పాపమునుండి విడిపించెను.

**రోమా 5:17**

మరణము ఒకని అపరాద మూలమున వచ్చినదై ఆ ఒకని ద్వారానే యేలినయెడల కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు.

## 5. విశ్వాసం ఎలాపనిచేస్తుంది:

### విశ్వాసమనగా నేమి?

నీవు నమ్మునదే విశ్వాసమైయున్నది (బైబిలు నందు విశ్వాసమనేది నామవాచకము మరియు నమ్మకమనేదిక్రియావాచకమై ఉంది)

అర్ధంచేసుకొనుటకు విశ్వాసం కష్టమైనదికాదు. నీవు ఒకదానిని నమ్ము నట్లైతే అదే విశ్వాసము. విశ్వాసము మరియు నమ్మకము అనునవి ఒకేమాట.



నీవు ఒకదానిని సత్యముగా అంగీకరించి అది నిజమని నమ్మిన యెడల అది నమ్మకము నిజానికి అది యాదార్ధమో, కాదో తెలీదు.

విశ్వాసమనేది, భావము, ప్రవర్తన, చూపు లేక స్థితి కాదు విశ్వసమనేది ఒకప్రాథమిక అవకాశము, నీఇష్టమునకు నిర్ణయము నమ్మమని ఏదినిన్ను బలవంతంచేయదు. నీవు చేయడాని తీసుకున్న నిర్ణయమే నీవు నమ్మేది.

**నిర్వచనం ఇవ్వబడింది :–** విశ్వాసం (నమ్మకం) ఎల్లప్పుడు నిర్ణయం తీసుకొనేదై ఉంది. కొన్ని సాక్ష్యాలమీద ఆధారపడి ఉంది, కొన్ని కార్యాలమీద ఫలితం ఇస్తుంది.

కనుక విశ్వాసమునది నీవు తెలియజేయు సాక్షాదారాల చేత నీవు ఒప్పింపబడినపుడు మరియు దానిని సత్యముగా అంగీకరించడానికి నీవు నిర్ణయం తీసుకోవాలి.

దేవుని యందు విశ్వాసమనగా దేవుడు చెప్పేది నిజమని నీవు నమ్ము టకు తీసుకొనే నిర్ణయము. ఇది కార్యము చేయుటకు ఆధారమునకు అర్హతమై నదిగా అంగీకరించాలి.

దేవుని యందు మరియు ఆయన మాటయందు విశ్వాసముంచుట అనగా దేనియందు అయినను విశ్వాసముంచడానికి ఒకే నియమము వ్యవహ రిస్తుంది. ఏవిధమైన ప్రత్యేక నిబందనలు లేవు. ఇది నీవు నమ్మే సంగతులై యున్నది.

## నేను విశ్వాసమును ఎలా పొందుకోగలను?

ఏ ఒక్కరో నమ్మకముతో పుట్టలేదు. ప్రతి నమ్మకము ఇపుడు నీవు కలిగియున్నది. నీ జీవితంలో నీవు తీసుకొనే నిర్ణయల ద్వారా నీవు సంపాదించుకొన్నది.

నీవు కలిగియున్న నమ్మకమునుండి నీవు తీసుకొన్న నిర్ణయములో నుంచి వచ్చిన ఫలితమే ప్రతి నమ్మకము వేరే నిర్ణయము ద్వారా మార్చబడును.

కనుక విశ్వాసము ఎలప్పుడు ఎదో ఒక ఆదారము మీద మూలమగును.

మనము ఏదైన నమ్మకమును మార్పుచేయగలిగే ముందు మనలను ఒప్పింపజేపే ఆదారము మనము కలిగియుండాలి.

జీవితము మాటిమాటికి ఆధారాలతో కూడిన నిర్ణయాలను తీసుకోవా డానికి బలవంతము చేస్తుంది. ఇది దేనిమీద ఆదారపడింది అనగా సత్యమును అంగీకరించడానికి ఇదిచాలినంత ఆదారమా అనే ప్రశ్నమీద ఆదారపడింది.

ప్రముఖ్యమైన ఆదారాన్ని దేవుడు మనకిచ్చియున్నాడు ఆయన వాక్యము నందును. ఆయనయందును విశ్వాసము కలిగియుండులాగున దేవుడు అబద్దమాడువాడు కాదు, ఆయన నమ్మదగినవాడు దేవుడు చెప్పే ప్రతీమాట నెరవేర్చబడుతుంది.

అందువలన నీవు బైబిలు నొద్దకువెళ్ళి దానిని నమ్మడానికి నిర్ణ యించుకో అప్పుడు దేవునియందు నీవు విశ్వాసముంచగలవు బైబిలు వ్రాయబడిన దేవుని మాటయై ఉన్నది.

అయితే అంతా విశ్వాసము వారు కలిగయుండలేదని కొంతమంది చెప్పుతున్నట్లయితే దానికి నివారణ దేవుని వాక్యముయొక్క అంశము మీద ఆదారములు చూడాలి అప్పుడు దేవుడు చెప్పింది నిజమని అంగీకరించుటకు నిర్ణయించుకోవాలి.

రోమా 10:17 లో అక్షరార్ధముగా చెప్పిన తార్జుమా మనకు తెలియ జేయునది. కాగా వినుటవలన విశ్వాసము

కలుగును మినుట క్రీస్తును గూర్చిన మాటలవలన కలుగును.

## ఎలాగు ఒకడు దేవుని యందు విశ్వాసమును పొందగలడు?

దేవుని గూర్చిన సత్యాన్ని వినుట వలన మరియు అది సత్యమని అంగీకరించుట వలన దేవుని వాక్యన్ని అంగీకరించడానికి ఎంచుకొనుట ద్వారా దేవుని యందు విశ్వాసము కలుగును.



కాబట్టి వ్రాయబడిన దేవునివాక్యము, బైబిలు సత్యమని ఆయన కార్యములు అర్థమైనవని అంగీకరించడానికి మనము నిర్ణయం తీసుకొనుట ద్వారా దేవునియందు విశ్వాసము మనము పొందగలము.

## నాకు విశ్వాసమున్నప్పుడు అది నాకు ఎలా తెలియును?

అది హృదయము నందే విశ్వాసము ఎల్లప్పుడు నిర్ణయమే దేనియందు అయినను నమ్మకముంచమని నిన్నెవరు బలవంతముచేయరు అవకాశము మీదైయున్నది.

యేసు చెప్పెను నీకు విశ్వాసమున్నట్లయితే నీవు చెప్పు (మత్త 17:20, లూకా 17:6) అందుచేత విశ్వాసము

మాట్లాడుతుంది విశ్వాసము మౌనముగా ఉండదు. మనము నమ్మదానిని మనమాటలద్వారా, కార్యములద్వారా మనము వివరిస్తాము.

నేను ఆలోచిస్తు ఉండే వాడిని విశ్వాసము గురించి ఏదో ఒకటి కలిగియుండుట చాలా కష్టము ఎందుకనగా అది ఒక బావనయై ఉండేది లేక జీవనస్థితి కాని ఇప్పుడు నేను అర్ధంచేసుకొన్నాను. ఒకసారి మనం నమ్మడానికి నిర్ణయించు కొన్నప్పుడు మనము విశ్వాసంలో ఉన్నాము. మనం ఎలాంటి భావం కలిగి ఉన్నామె కాదు.

విశ్వాసం అనునది రహస్యముకాదు. నీవు విశ్వాసం కలిగి యున్నావా లేదా అని ఆశ్చర్యపడనవసరంలేదు. నీవు చెప్పుటవలన మరియు చేయుట వలన నీవు నమ్మేదానిని నీవు తెలుసుకుంటావు.

## విశ్వాసం ఎలా పనిచేస్తుంది.

మానవులంతా నమ్మిక పద్ధతి ద్వారా వ్యవహరించుచున్నారు. జీవితము గుండా మనము వెళ్ళుచుండగా మనము ఖచ్చితముగా ఆదారాలను తెలియజేయాలి. అది న్యాయనిర్ణితమై ఉండాలి. ఎప్పుడయితే మనము

సత్యాన్ని అంగీకరించడానికి ఆధారాలును ఎన్నుకుంటామో అప్పుడు ఆ నమ్మకము నమ్మక క్రమ పద్ధతికి కలుపుబడుతుంది.

మనము ఒకపాఠము గురించి వ్వత్యాసముగా నమ్మటానికి నిర్ణయించు కోవడానికి క్రొత్త ఆధారాలు మనము తెలియజేయునంతవరకు అదే నమ్మకాన్ని మనము కల్గిఉంటాము.

జీవితము గుండా మనము వెళ్ళుతున్నప్పుడు మనయొక్క నమ్మక క్రమము ఆధారము చేసుకొని మనము ఎప్పుడూ పని చేస్తుంటాము. కొన్ని సార్లు ఆలోచించే సమయములేనప్పుడు జీవితములో సమస్యలను ఎదుర్కొంటాము. కనుక తక్షణమే కార్యావసరము అయి ఉన్నది. ఈ కార్యములు ఎల్లప్పుడు మనము ముందుగానే నిశ్చయించుకున్న నమ్మకము చేత పాలింప బడును (మనయొక్క నమ్మక క్రమపద్ధతి)

బైబిలు నీజీవితాన్ని మార్చడానికి పెద్ద ఆధారమై ఉన్నది. అది దేవుని యొద్దనుండి వచ్చిన వర్తమానము. అన్ని కార్యములు ఎలాగు జరుగుచున్నవో సృష్టికర్తయైఉన్న వానికి తెలియబడును.

మనము బైబిలు నుండి క్రొత్త ఆధారములను పొందుకుంటుండగా మన యొక్క పాతనమ్మకాలలో కొన్నింటితో పాఠము కావచ్చును. కాని దేవుడు అబద్ధమాడుడు అని మనకు తెలియును మరియు అయన చెప్పెదే సత్యమయిఉన్నది మరియు జరుగుచున్నది.

**మార్కు 11:22-24**

అందుకు యేసు వారితో ఇట్లనెను. మీరు దేవుని యందు విశ్వాస ముంచుడి.

23 ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయ బడుమని చెప్పి తనమనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.



24 అందుచేత ప్రార్ధనచేయున్నప్పుడు మీరు అడుగుచున్నవాటనెల్లను పొంది యున్నాము అని నమ్ముండి. అప్పుడు అవిమీకు కలిగినని మీతో చెప్పుచున్నాను.

**మార్కు 11:22 :**

అక్షరాల చెప్పుచున్నాది. “దేవుని విశ్వాసము కల్గియుండు” దేవుడు కల్గియున్నట్టిగా (లేదా) ఉపయోగించినట్టుగా మన యొక్క విశ్వాసాన్ని ఎలాగు ఉపయోగించాలో యేసు బోధించుచున్నాడు. “దేవునివిశ్వాసము” కోరిన ఫలిత మును మాట్లాడుతుంది మరియు ఆప్రకటనను ఎప్పుడు ఏది మార్చనివ్వదు. (మార్కు 11:23) మనము దేవుని పిల్లలమైయున్నాము. ఆయనవలె ఆయన పోలికచొప్పున, మరియు ఆయన యొక్క సృష్టిలో కార్యములు ఎలాగు జరుగు చున్నవొ మనకు తర్ఫిదునిస్తున్నాడు. ఒకసారి దేవుడు ప్రకటన చేసినప్పుడు ఆయన దానిని ఎప్పుటికి మార్చడు. వేల సంవత్సరాల క్రితము దేవుడు మాటలాడిన మాటలున్నవి. అవి ఇంకను మనకు పూర్తిగా ప్రత్యక్షము కాలేదు. కాని దేవుడు ఏదైనా వత్యాసముగా చెప్పుటకు ఆయన ఎన్నుకోడు ఆయన చెప్పేవి జరుగుతాయని దేవుడు నమ్ముచున్నాడు.

“అనుమానము” మార్కులో 11:23 పశ్నలు కల్గియుండమని కాదు దీని అర్ధము న్యాయము (నిర్ణయము) అది పూర్తిగా విభాగిస్తుంది. అయితే దీని అర్ధము కొంత క్రొత్త ఆధారాన్ని అంగీకరిస్తూ ఇంతకుముందు నీకున్న విశ్వాసప్రకటనను మరియు నిర్ణయమునకు వ్యతిరేఖముగా తెలియజేయ బడును.

కొత్త ఆధారాన్ని పొందుకుంటూ మరియు మననమ్మకాన్ని మార్పు చేయుటకు అంది చాలినంతగా నిర్ణయము ఉందో లేదో తెలియనటువంటి ముగింపులేని వృత్తము వలేఉన్నది. మనము ఒక నిమషము విశ్వాసములో ఉంటాము మరియు అవిశ్వాసములోను (అపనమ్మకములో) తరువాత నిమిషములో ఉంటాము మనకు చూపింపబడిన ఆధారము మీద అనుకొని

క్రొత్తనిర్ణయాన్ని తీసుకున్నట్లుయితే యోహాను 2:11లో శిష్యులు విశ్వాసము కల్గియున్నారు మరియు

మార్కు 16:14లో విశ్వాసము కల్గిలేరు. (యేసుక్రీస్తు సువార్తపరిచర్యలో) భయము అనేది బైబిలు నిరీక్షణకు వ్యతిరేకిత బైబిలు నిరీక్షణ అనగా నిశ్చయ మైన ఎదురుచూపును ఆదారముచేసుకొని దేవుని వాక్యముచే బలపరచ బడును. భయము వ్యతిరేకతను ఎదురుచూచుచు కొంత చెడ్డదానిమీద నమ్మకము వలన బలపరచబడును. ఈ రెండును ఊహలలో చిక్కుకున్నది ఏదియు జరగకముందే మన సామార్థ్యాన్ని, ఆలోచనా విధానాన్ని ఊహించు కుంటాము.

దేవునియందు విశ్వాసము బైబిలు నిరీక్షణను ఇస్తుంది మంచిజరగాలని ఎదురుచూడడం చెడ్డవిషయాలు యందు నమ్మకము చెడు జరుగుతుందనే భయముతో ఎదరుచూడడం భయము మరియు నిరీక్షణ ఈ రెండింటికి పునాది మరియు గుర్తింపుకు విశ్వాసమే ఆదారము.

నీవు నిరీక్షణ కలిగియుండలేవు (ఇది నిశ్చయమైన దృశ్యం) విశ్వాసము లేకుండా (ఇది నమ్ముటకు అవకాశం) కొన్ని విషయాలలో నీవు భయము కలిగియుండలేవు (ఇది వ్యతిరేకదృశ్యము) విశ్వాసము లేకుండా (ఇది నమ్ముటకు అవకాశం) కొన్ని చెడ్డవిషయాలలో ఇది మీ నమ్మకము బలపర్చుటకు, కట్టుటకు మరియు మీయొక్క నిరీక్షణకు లేక భయాలకు మూలము సిద్దపరుచును. నమ్మకము నీవుతీసుకొనే నిర్ణయమైఉన్నది. అప్పుడది నీ యొక్క నమ్మక సిద్దాంతములో భాగమైఉంది. అది మీ యొక్క భయాలకు మరియు నిరీక్షణకు మూలాన్ని ఇస్తుంది.

నీవు నమ్మిన దానిని నీ నోటితో మాట్లాడుట ద్వారా మరియు కార్యా చరణలో పెట్టుటకు విశ్వాసము స్వేచ్ఛగా వదిలి పెట్టబడియున్నది. విశ్వాసము యొక్క ప్రాధమిక కార్యము దేవుని వాక్యానికి సమ్మతించి దేవుడు మాట్లాడు చున్నాడు.



అప్పుడు మనము విశ్వాసము యొక్కస్థితిలో నిలబడుచున్నాము, ఏ విధమైన భావాలు గాని లేక పరిస్థితులు గాని లేకుండా.

ఇక్కడ బైబిల్ విశ్వాసమును ఎలా వ్యవహరించాలో ఒక ఉదాహరణ ఇవ్వబడింది. మొదటిగా బైబిలుని ఆధారము చేసుకొని ఇది చేయడానికి నీకు అధికారము కలదని నమ్ము, అప్పుడు సమస్యకు ఏది కారణమై ఉన్నదో దానితో మాట్లాడు.

**రెండవది** :– నీవుకోరిన ప్రతిఫలాన్ని మాట్లాడు.

**ఉదాహరణకు :**– "రోగమా వదలివెళ్ళు" తరువాత "శరీరమా స్వస్థతపడు". నీమార్గములో ఉన్న ఏవిధమైన సమస్యతో అయిన మాట్లాడు దానినినీవు ఏమిచేయాలని అనుకుంటున్నావో దానితో చెప్పు. విశ్వాసపు మాటల గుండా అధికారము విడుదల చేయబడి పరిస్థితులు లోబడతాయి. తరువాత నీవు జవాబు పొందుకున్నావని నమ్ముమరియు నీవు ఇప్పుడు చెప్పిన దానిని ఎప్పుడూ మార్పుచేయుకు.

## 6. విశ్వాసము వలన దేవునినుండి నీవు పొందుకుంటున్నావు.

నీవు దేవునినుండి పొందుకొనేది, నీకవసరమైనది లేక నీకు అర్హమైన దానిమీద ఆధారపడదు కానినీవు నమ్మినదానిమీద మాత్రమే నీవు దేవునినుండి పొందుకోవటంలేదు ఎందుకనగా నీవు మంచి వ్యక్తి వని లేక దేవుని కొరకు ఏదో చేస్తున్నావనే కారణముకాదు.

నీ విశ్వాసము మీద ఆధారపడి నీవు దేవుని నుండి పొందుకుంటున్నావు – దీనిభావం నీవు నమ్మిదానిని బట్టి (పరిశుద్ధగ్రంథంలో విశ్వాసము నామవాచకమై ఉన్నది నమ్మకము అనేమాట క్రియ అయి ఉన్నది).

దేవుడు చెప్పినది నిజమని నమ్ముటకు విశ్వాసము ఎన్నికై యున్నది. విశ్వాసము దేవుని వాక్కులను స్వీకరిస్తుంది. నీ హృదయమందు దేవుని వాక్యమును నమ్ముట ద్వారా విశ్వాసము కార్యము చేయును. మరియు నీ నోటితోమాట్లాడుట వలనను.

**మత్తయి 8:13**

అంతట యేసు ఇక వెళ్ళుము నీవు విశ్వసించిన ప్రకారము నీకు అవును గాక అని శతాధిపతితో చెప్పెను. ఆ గడియలోనే అతని దాసుడు స్వస్థత నొందెను.

శతాధిపతి ఏదయితే నమ్మి నిర్ణయిచుకొనెనో దానినే దేవుని యొద్ద నుండి పొందుకొనెను. ఈ రోజుకీ ఇది ఇంకా ఉంది.

**మత్తయి 9:29**

అప్పుడాయన వారికన్నులు ముట్టి – మీ నమ్మిక చొప్పున మీకు కలుగుగాక అని చెప్పినంతలో వారికన్నులు తెరవబడెను.

ఈ ప్రకటన అప్పటివలె ఈరోజుకి కూడా నీకు చెల్లుతుంది. నీ విశ్వాస ప్రకారముగా నీవు దేవుని యొద్దనుండి పొందుకుంటావు.

యేసు తన ఇష్టమును చూపించుటలేదు. ఆయన వారితో ఆప్రజలు వారియొక్క విశ్వాసము ద్వారా పొందుకున్నారు కనుక మీరు కూడా ఏదో ఒకటి చేయుట ద్వారా పొందుకోండి అని చెప్పుటలేదు.

**రోమా 4:16**

ఈ హేతువు చేతను ఆ వాగ్దానము యావత్సంతతికి, అనగా ధర్మ శాస్త్రము గలవారికి మాత్రము కాక అబ్రహాముకున్నట్టి విశ్వాసము గల వారికి కూడా ధృడము కావలెనని, కృపననుసరించినదై యుండునట్లు అది విశ్వాస మూలమైనదై యుండెను.

విశ్వాసమూలముగా ప్రజలను ఆశీర్వదించుట ద్వారా ఆయన కృప ద్వారా దేవుడు ప్రజలందరికి  ఉచితంగా ఇవ్వగలడు. ఎవరైన ఏదైన చేసిన నందువల్ల కాదు వారు ఆయన వాక్యమునందు నమ్మికయుంచినట్టైతే దేవుడు వారిని ఆశీర్వదించ గలడు.



**రోమా 5:1–2**

కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులుగా తీర్చబడి మనప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందుము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలుచుండి దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము.

మనమందరము ఆయన కృప ద్వారా దేవునినుండి పొందుకొను చున్నాము. మనము దానికి అర్హులముకాము, మరియు దానిని మనము సంపాదించుకొనలేము అది కృపద్వారానే మనకు అనుగ్రహింపబడిన వరము. కాని దానిని మనము అంగీకరించాలి మరియు విశ్వాసము ద్వారా పొందు కోవాలి.

యేసుక్రీస్తు ద్వారా ఆయన సమస్తమును మనకు అనుగ్రహించినప్పటికి చాలామంది దేవుని నుండి ఏదో పొందుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

దేవుడు ఏదైతే సిద్ధపరచి యుంచాడో ఇప్పుడు విశ్వాసము ద్వారా పొందుకోవాలి.

**గలతీ 3:9**

కాబట్టి విశ్వాససంబందులే విశ్వాసముగల అబ్రహాముతో కూడా ఆశీర్వదింపబడుదురు.

విశ్వాసము గలవారు మాత్రమే దేవుని ఆశీర్వాదములు పొందు కుంటారు. దేవుడు ఎంతో చేయగలడు – కాని మనము నమ్మిన దానినే చేయును. ఆశీర్వాదాలు పొందుతున్న ప్రజలు విశ్వాసము లేనివారిగా ఇంకా కనబడుచు ఎవరో ఇతరుల విశ్వాస ఆధారముగా పొందుకుంటున్నారు.

**గలతీ 3:14**

ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసమువలన మనకు లభించినట్లు

అబ్రహాము పొందిన ఆశీర్వచనము యేసుక్రీస్తు ద్వారా అన్యజనులకు కలుగుటకై మనము దేవుని నుండి పొందుకొనేదేదైన విశ్వాసము ద్వారానే పొందుకోవాలి.

**ఎఫెసి 2:8**

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగిదికాదు దేవునివరమే.

మనము విశ్వాసము ద్వారా మాత్రమే విడుదల లేక రక్షింపబడ్డాము. మనము పొందియున్న ప్రతీది దేవుని వరమే – మనము దానిని సంపాదించు కొనలేదు లేక దానికి అర్హులముకాదు. కాని విశ్వాసము లేకుండా దానిని పోందుకోలేము.

**హెబ్రీ 6:12**

మీరు మందులు కాక విశ్వాసము చేతను ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడచుకొనునట్లుగా – పరిశుద్ధగ్రంథమునందు అనేక వాగ్దానములున్నవి నీ జీవితంలో అవి కావాలనుకొన్నట్లైతే వాటిని నీవు ఓర్పు మరియు విశ్వాసము ద్వారా పొందుకోగలవు.

## 7. దేవుడే నీకు మూలము:

దేవుడే నీకు సమకూర్చుటకు నిజమైన మూలాదారము ప్రజలు కాదు, ప్రభుత్వముకాదు మరియు నీ సొంత సామర్ధ్యము కూడా కాదు లేక ఆస్థి. నీవు నమ్మకం ఉంచే ప్రతీదానిలో నీకు అపజయం రావచ్చు, కాని దేవుడు నిన్ను ఓడిపోనీయడు. దేవుడు నిన్ను ఆయన వైపు చూడడానికి ఇష్టపడు తున్నాడు ఆయనే సమకూర్చువాడని నీకు సమకూర్చుటకు, ధనులు, ఉద్యోగములు, ఆస్తులు మరియు ప్రజలను దేవుడు వాడుకొంటున్నాడు. దేవుడు ఉపయోగిస్తున్నవన్ని సమకూర్చే మార్గములు మాత్రమే మూలా ధారము కాదు.



ఒక మూలము ఎక్కడ నుండి వస్తుంది. మనకవసరమైన వస్తువులన్ని దేవుని యొద్దనుండి వస్తున్నాయి. అది ఎవరో ఒకని ద్వారా రావచ్చు కాని అది దేవునితోనే ప్రారంభం. దేవునిని నీవు మూలధారముగా కలగియుండటం అనగా ఎవరో ఒకరు నిన్ను కనిపెట్టికొని చూస్తున్నారు దీని అర్థం నీవు చింతపడవలసిన పనిలేదు. నీకు భవిష్యత్తు తెలియదు కాని పరలోకమందున్న నీ తండ్రి చేస్తున్నాడు. నీ జీవితంలో జరిగే విషయాలు నిన్ను ఆశ్చర్యపరచ వచ్చు గాని అవి దేవుని ఆశ్చర్యపరచలేవు. దేవుడు నీ భవిష్యత్తును ముందే ఎరిగియున్నాడు మరియు నీకు కావలసిన వస్తువులన్ని సిద్ధపరుస్తున్నాడు. అందువల్ల భయంతో నీవు జీవించనవసరం లేదు. నీవు ప్రశాంతంగా ఉండి దేవునియందు నమ్మక ముంచు. ఏమి జరిగినా భయంలేదు, నిన్ను నడిపించడానికి దేవుడెల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు మరియు నీకు సమకూర్చు చున్నాడు, నిన్నెప్పుడు విడిచిపెట్టనని వాగ్దానం చేసియున్నాడు.

**హెబ్రీ 13:5,6**

ధనాపేక్షలేనివారై మీకు కలిగిన వాటితో తృప్తిపడి యుండిడి నిన్ను ఏ మాత్రము విడువను నిన్ను యెన్నడును ఎడబాయనని ఆయనే చెప్పెనుగదా కాబట్టి ప్రభువు నాకు సహాయుడు నేను భయపడను నరమాత్రుడు నాకేమి చేయగలడు.

నీ కోసం సమస్తము సమకూర్చు దేవునితో నిర్భయముగా నీ జీవితాన్ని ఎదుర్కోగలవు. దేవుడు నమ్మదగినవాడు. ఆయన నిన్ను అపజయం పొంద నియ్యడు. దేవుడు నిన్ను ఆశీర్వదించుటకు ఉపయోగించేది నీ ఉద్యోగము లేక వృత్తి ఒకమార్గమైయున్నది. కాని నీ ఉద్యోగము నీకు మూలము కాదు. మానవజాతి పట్ల దేవుని ప్రణాళిక మనము కష్టపడాలనే. (ఆది 2:15, 2 థెస్సలో 3:10–12) కనుక దేవుడు సాధారణంగా మనకోసం ఇలా సమకూర్చు చున్నాడు, మనకు మంచి ఉద్యోగం ఇచ్చుట ద్వారా, మంచి ఆరోగ్యం మరియు ఆ ఉద్యోగం చేయుటకు సామర్థ్యమును.

ఏదియేమైన దేవుడు ఉద్యోగము ద్వారా నీకు సమకూర్చుటకు పరిమితులు పెట్టలేదు. నీవు ఉద్యోగం పోగొట్టుకొన్నప్పటికి – దేవుడు ఇంకను నీకు మూలమైయున్నాడు. మరియు ఇంకను నీకు సమకూర్చుచున్నాడు.

దేవుడు నిన్ను స్నేహితుల ద్వారా మరియు బంధువుల ద్వారా ఆశీర్వదించుచున్నాడు. కాని వారు నీకు మూలము కాదు. వారు నిన్ను పడగొట్టిన లేక నిన్ను వదలిపెట్టిన దేవుడు నిన్ను వదలడు.

దేవుడు ప్రజలయందు ఉండి నిన్ను ఆశీర్వదించడానికి వారిని ప్రభావితం చేస్తారు. నీ మేలు కొరకు దేవుడు పరిస్దితులు పని చేయుటకు కారకులుగా ఉంచుతాడు. ప్రతీ ఆశీర్వాదం వెనుక దేవుడున్నాడు. కాబట్టి ప్రతీ ఆశీర్వాదమును బట్టి ఆయనకు వందనములు, అది ఎలా వస్తుంది అనేది కాదు, ఎందుకనగా అది దేవుని యొద్దనుండే వస్తుంది.

దేవుని మీద కంటే వేరే దానిమీద నమ్మకముంచితే నీవు ఓడిపోగలవు. ఒక్కరాత్రిలో కరెన్సీకున్న విలువ తగ్గవచ్చు, వస్తువుల విలువ పడిపోవచ్చు, కంపెనీలు మూతవేయబడవచ్చు. దేవుడు మాత్రము పూర్తిగా ఆధారబోతుడు.

ఏదైన మూలము లేక అవకాశము లేనప్పుడు, ఆయనే మూలమై యున్నాడు. చాలాసార్లు దేవుడు సహజసిద్దమైన ఆహారాన్ని సిద్ద పరచెను మరియు ఆహారాన్ని రెట్టింపుచేసారు. (నిర్గ 16:35, 2రాజు 4:42–44, మత్త 14:15–21 మత్త 15:32–38) మరియు ఆయన ఈ విధంగానే నీ పట్ల చేస్తాడు అవసరమైనట్లైతే. నీవు దేవుని యందు నమ్మిక ఉంచు.

## 8. నీ కొరకు సిద్దపరచుటకు దేవుడు వాగ్దానం చేస్తున్నాడు.

**యోహాను 6:35**

అందుకు యేసు వారితో ఇట్లనెనుజీవాహారము నేనే, నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు నాయందు విశ్వాసముంచువారు ఎప్పుడును దప్పిగొనడు.



**1 తిమోతి 5:8**

ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన ఇంటి వారిని సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసి కన్నా చెడ్డవాడైయుండును.

ఇప్పుడు నీవు యేసుని కలిగియున్నావు నీవు దేవుని బిడ్డవైయున్నావు. దేవుడెప్పుడు అ విశ్వాసి కంటే చెడ్డవాడై యుండడు. ఆయన ఎల్లప్పుడు తన స్వంత కుటుంబానికి సిద్దపాటు చేస్తుంటాడు. నిన్ను కూడా కలుపుకొని.

ఏదైన న్యాయస్దానం ఈ లోకతండ్రిని శిక్షించవచ్చు. ఎవరైన, ధనవంతుడైనప్పటికి, బిడ్డలనుండి సహాయం పొందకపోవచ్చు. మన తండ్రియైన దేవుడు ఈ లోక తండ్రివలె తక్కువుగా ప్రేమిస్తున్నాడని, జాగ్రత్త తీసుకోవడం లేదని మనము ఆలోచించాలా? కాదు. యేసు బోధించాడు. పరలోకమందున్న తండ్రి ఈ లోక తండ్రుల వలెకాక ఆయన ఎంతో కృపయు మరియు దయ చూపు వాడైయున్నాడు. ఈ సత్యమును గురించి ఆగి ఆలోచించు.

**లూకా 12:22, 24, 27–32.**

22 అంతట ఆయన తన శిష్యులతో ఇట్లనెనూఈ హేతువుచేత మీరు ఏమి తిందామో, అని మీప్రాణము గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో, అని మీదేహము గూర్చి యైనను చింతింపకుడి.

24 కాకుల సంగతి విచారించి చూడుడి అవి విత్తవు, కోయవు, వాటికి గరిసెలేదు, కొట్టులేదు. అయినను దేవుడు వాటిని పోషించు చున్నాడు.

27 పువ్వులెలాగు ఎదుగుచున్నవో ఆలోచించుడి అని కష్టపడవు, వడుకవు. అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సయితము వీటిలో ఒకదానివలనైన అలంకరించబడలేదని మీతో చెప్పుచున్నాను.

28 నేడు పొలములో ఉండి, రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని
దేవుడిలాగు అలంకరించిన యెడల, అల్పవిశ్వాసులారా మీకు
మరెంతో నిశ్చయముగా వస్త్రములనిచ్చును.
29 ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని విచారింపకుడి,
అనుమానము కలిగియుండకుడి.
30 ఈలోకపు జనులు వీటన్నిటిని వెదకుదురు ఇవి మీకు కావలసి
యున్నవని మీ తండ్రికి తెలుయును.
31 మీరైతే ఆయన రాజ్యమును వెదకుడి, దానితో కూడా ఇవి మీ
కనుగ్రహింపబడును.
32 చిన్న మందా భయ పడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు
మీతండ్రికి ఇష్టమైయున్నది.

దేవుని రాజ్యంలో కొదువలేదు. ఆ రాజ్యము రాజుయొక్క పరిపాలనలో ఉన్నది అక్కడ రాజు పరిపాలిస్తున్నాడు. నీ జీవితంలోనికి యేసు పరిపాలించుటకు అంగీకరించినపుడు నీవు ఆయన రాజ్యంలో భాగమైయున్నావు.

**కొలస్సీ 1:13**

ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులునిగా చేసెను.

నీవు క్రీస్తుని అంగీకరించినప్పుడు నీవు ఆయన రాజ్యానికి పౌరుడవై యున్నావు, అందువలన ఆయనే నీ సంక్షేమానికి బాధ్యుడు.

**మత్తయి 6:31–33**

31 కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో ఏమి ధరించుకొందుమో
అని చింతింపకుడి అన్యజనులు వీటి విషయమై విచారింతురు.
32 ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపుతండ్రికి తెలుయును.



33 కాబట్టి మీరు ఆయన నీతిని రాజ్యమును మొదట వెదకుడి. అప్పుడ
వన్నియు మీకను గ్రహింపబడును.

**ఈ భాగము రెండు అవసరాలను కోరుతుంది**

దేవుని రాజ్యంలో ఉండడము మరియు నీతిని కలిగియుండుటయు. (దీని భావము దేవునితో సమానముగా నిలుచుట)

ఇప్పుడు క్రీస్తు యేసు నందు విశ్వాసముంచిన వారందరు దేవుని రాజ్యంలో ఉన్నారు. మరియు ఉచిత వరముగా నీతి ఇవ్వబడెను. నీవు దేవుని రాజ్యంలో ఉనట్లైతే నీవు దేవుని వాగ్దానం కలిగియున్నావు. మరియు ఆయనతో నిలుచున్నావు. అవసరాను బట్టి నీవు చింతింపడనవసరము లేదు. దేవుడే నీ కొరకు సిద్దపరచును.

ఈ వాగ్దానము దేవుని యొక్క ఉదారతను తెలియజేస్తుంది. ధనవంతులుగా చేస్తానని వాగ్దానం కాదు కాని ఈ వాగ్దానము. దేవుని రాజ్యంలో ఉన్న ప్రతి ఒక్కరికి సరిపడినన్నీ సిద్దపర్చును.

దేవునియొక్క ఈ వాగ్దానము నీకు తగినదా లేక నీవు చేయగలిగినదా అనే దాని మీద ఆధారపడదు. నీవు దేవునికి చెందినవాడవైతే ఆయన నీ కొరకు సమకూర్చును. నీవెక్కడ ఉన్నావనేది నీవు ఏమి ఎదుర్కొంటున్నావనేది కాదు. దేవుని వాగ్దానము నీ కొరకు గరిష్టమైనది సమకూర్చును.

అవసరమైనట్లైతే దేవుడు ఆహారాన్ని రెట్టింపుచేయగలడు లేక కాకులు దానిని నీ యొద్దకు తెచ్చును. ఏలియాకు చేసినట్లుగా.

**1 రాజులు 17:2–6**

మీరందరు యేసుకు చెందినవారై మరియు నమ్మితే ఆయన నీ కొరకు సిద్దపరచగలరు. నీవు నమ్మటానికి ఇష్టపడనట్లైతే దేవుడు నీకొరకు సిద్దపరచిన వాటిని సాతాను ఎత్తుకుపోవుటకు నీవు ద్వారము తెరచినవాడవు అవుతావు అప్పుడు దేవుడు నీ కొరకు సిద్దపరచినప్పటికిని వాటిని నీవు పొందలేవు.

ఒకవేళ ఏదైన నీకు కొదువైతే అది నీ అపనమ్మకము వలన దేవుడు నీకు సిద్ధపరచినవాటి సాతాను దొంగిలించును. నీ పట్ల దేవుని చిత్తం ఎల్లప్పుడూ ఉంటుంది, అలాగే నీకుటుంబస్తులు అందరికి సరిపడినంతగా.

నీవు బ్రతకడానికి ఈ నిర్దిష్టమైన ఆహార వస్తువులు అత్యదికము కాదుకాని నీ విశ్వాసము అల్పమైనదైనప్పటికి ఇది నీ కొరకు దేవుని (హామీ) పూచీ అయి ఉన్నది. నీవు దేవుని నమ్మి ఆయనకు విధేయుడవైతే ఆయన నీకు ఎంతో సమృద్ధిగా సిద్ధపరుచును.

**ఆది 22:14**

అబ్రహాము ఆచోటుకి "యెహోవా యీరె" అను పేరు పెట్టెను. (దీని అర్ధం ప్రభువే సమకూర్చును.)

దేవుని పేర్లలో ఒకటి "యెహోవా యీరె" అనగా "దేవుడే దానిని చూచుకొనును" అదే "ప్రభువే సమకూర్చును" ఆయన పేర్లలో ఇదొకటి! దేవుడు నిన్ను గూర్చి జాగ్రత్త తీసుకొనును మరియు నీ కుటుంబమునకు కావలసిన ప్రణాళిక, నీకు అవసరమైనదేదో నీకు తెలియకముందే.

నీ జీవితమంతటిలో నీ కుటుంబ వస్తుసముదాయంలోగాని దేవుడు ముందే చూచియుండలేదు అని చెప్పే ఒక్కరోజు కూడా ఉండి ఉండదు. నీవు దానిని వెతికి కనుగొనడానికి కోరుకుంటె దానిని సంపాధించుట కష్టం కావచ్చు కాని దేవుడు సిద్దపరచినవి ఎల్లప్పుడూ ఉంటాయి.

**మత్త 6:26**

ఆకాశ పక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు మీరు వాటికంటే బహు శ్రేష్టులు కారా.

యేసు చెప్పెను. దేవుడు పక్షులకు ఆహారము సిద్దపరుచును దేవుడు ప్రతి జంతువుకి ఆహారము సిద్దపరుచుటను చూపిస్తుంది. అయినా పక్షి



దేవుడు సిద్దపరచిన ఆహారాన్ని సమకూర్చుకొనడానికి బదులుగా ఇంకా అలాగే కూర్చుంటే అవి ఎండిపోతాయి (చిక్కిపోతాయి). దేవుడు ఆహారాన్ని వాటిగూళ్ళకు మోసికెళ్ళడు మరియు వాటి నోటిలో ఆహారాన్ని పెట్టడు.

పక్షులు నిన్నటి రోజున ఆహారము దొరికని చోట కూర్చోవు మరియు ఈ రోజున మరీ ఎక్కువ ఆహారము చూపించేవరకు వేచియుండవు. అవి చూస్తునే ఉంటాయి. తేటతెల్లని నమ్మకముతో ఆహారము ఎక్కడో సిద్దపరిచి యుంటుందని.

అయినప్పటికి చాలా పక్షులు వాటి భవిష్యత్తుకి నిల్వ ఉంచుకోవు. అవి చింతపడవు, మనం అలా ఉండాలని లేదు (నీ భవిష్యత్తు కొరకు పొదుపు, పెట్టుబడి పెట్టడం తప్పుకాదు. నిజానికి అది మంచిదే) కాని నీవెల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. దేవుడే నీకు మూలమని మరియు ఆయనను నమ్మాలి.

అందువలన పనిచేయి, కాని చింతపడకు (మరియు నీవు సాదారణ పని కూడా చేయలేక పోయినట్లైతే అయినా చింతపడవద్దు ఎందుకనగా దేవుడు పక్షులకు చేస్తున్న దానికంటే ఎక్కువుగా నీ యెడల శ్రద్ధ చూపు చున్నాడు. మరియు ఎలాగా నీ కొరకు ఆయన సమకూర్చుతాడు.)

లేమిని నీవు అంగీకరించినట్లైతే, నీవు దానిని కలిగియుంటావు. కాని చిన్న పక్షివలె అంత విశ్వాసము కలిగియుంటే నీ ఆహారము కనుగొనేంత వరకు నీవు చూస్తూనే ఉంటావు. ఎందుకనగా దేవుడు నీకొరకు ఆహార వస్తువు సిద్దపరిచియున్నాడని నీకు తెలుసు కనుక. నీవు నిన్నటి దినాన్న పొందుకున్న ఆహారాన్ని కాక వేరొక స్దలాన్ని నీవు కనుగొనవలసియున్నది. మరియు నిన్నటి దినాన్న నీవు చేసిన దానికంటే కొంచెం ఎక్కువసేపు చూడవలసి యున్నది, కాని నీవు చూస్తునే ఉంటే నీవు దానిని కనుగొం టావు.

## 9. అభివృద్ధికి ఆశీర్వాధమునకు దేవుడు వ్యతిరేకికాదు.

కీర్తనలు 35:27 తన సేవకుని క్షేమమును చూచి ఆనందించు "యెహోవా ఘనపరచబడును గాక అని వారు నిత్యము పలుకుదురు. చాలా మంది అనుకుంటారు. పేదరికంలో ఉండుట దేవుని చిత్తము. ధన సంపాదన ఒక్కటేయైతే శాపమే. దేవుడు నిన్ను పేదరికంలో ఉంచాలని కాదు ఆ పరిస్థితి ద్వారా నీకు భోదించాలని.

బైబిలు గ్రంధములో రాజుయైన సొలోమోను చరిత్ర అంతటిలో ధనికుడు ఎందువలననగా దేవుడు ఆయనను దీవించెను కాబట్టి. బైబిలు గ్రంధములో మరి కొంతమంది చూడగలము. ఎవరైతే దేవునితో సన్నిహిత ముగా ఉండి నడుస్తారో వారు సంపన్నులైరి. అబ్రహము దేవుని స్నేహితుడని పిలువబడెను. దావీదు దేవుని హృదయానుసారుడని వీరు ఇరువులు సంపన్నులె అబ్రహము "చాలా ధనికుడు" (ఆదికాండము 13:2)

నూతన నిబంధన ద్వారా (గలతీ 3:9, 3:14, 3:29) ఎవరైతే యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుతారో అబ్రహము పొందుకొనిన ఆశీర్వాధములు అన్నియూ పొందుకొనగలరు. ద్వితీయోపవేశ కాండము 8:18 కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటివలే స్థాపింపవలెనని మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగుజేయువాడు ఆయనే.

యేసుక్రీస్తు పేద వ్యక్తి అనే దానికి ప్రోత్సహించుటలేదు.

(యేసుక్రీస్తు పిలువ మరణం పొందుటలో తనకు తానుగా పేద వానిగా సమర్పించుకొన్నాడు. భూమి మీద ఉన్నతమైన సేవలను అందించారు.) పేదలకు ఇవ్వటము దేవునికి తెలుసు. చాలా ఎక్కువమంది శిష్య సముహమునకు జనములకు తన ధన నిధిలో నుండి ఇచ్చువాడునైయున్నాడు.



పేదవారైతే ఈ సామర్థ్యం కలిగి ఉండరు. ధనమును ప్రేమించ వద్దు అని బైబిలు లేఖనాలు ఖచ్చితంగా చెప్పుచున్నవి. సరియైన రీతిలో ధనము ఉపయోగించాలి. ఆర్థికాభివృద్ధి దేవుడే కలుగజేస్తాడని బైబిలు చెప్పుచున్నది.

**సామెతలు 10:22**

యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును. నరుల కష్టము చేత ఆశీర్వాధము ఎక్కువ కాదు కొందరి ఆలోచన డబ్బు పాపమని బైబిలు చెప్తుతుంది అనుకుంటారు. బైబిలు చెప్పేది అలాకాదు. డబ్బు ఒక్కటే మాత్రమే కాదు. ధనమునే ప్రేమించుట పాపము.

**తిమోతి 6:10**

ప్రజలు ధనమును ప్రేమించువారు, ధనము సంపాదించుట కొరకు పాపమును చేయుటకు ఇష్టపడతారు. వారి దగ్గర ధనము లేకపోయినను పాపము చేయుదురు. ధనము అనునది తప్పుకాదు. అవి (ధనము) పరికరము లాంటిది. దీనిని ఉపయోగించు వ్యక్తి మంచికైనను వాడవచ్చు లేదా చెడుకైనను ఉపయోగించవచ్చు.

ఒక పేద వ్యక్తి చాలా తక్కువ కలిగి ఉంటాడు. అతడు ఇతరులకు ఎలా సహాయపడగలడు. నీవు సంపదను కలిగి ఉండుటను బట్టి దేవుడు నీకు వ్యతిరేకి కాదు. ఆయన ధనముకు వ్యతిరేకి అని నీకు నీవు అనుకొని మోసగించుకోవద్దు. లేదా ధనమే ముఖ్యంగా నీవు ఆశిస్తే ఖచ్చితంగా నిరాశ పాలవుతావు.

డబ్బు (ధనము) చాలామందిని క్రుంగదీసినది: చాలామంది అనుకుంటారు. డబ్బు ఉంటే చాలా సంతోషం ఇస్తాది. కాని ఎన్నో నిరుత్సాహాలు.

**మత్తయి: 13:22**

ముండ్లపొదలలో పడిన విత్తనములు, వాక్యము వినినను లోక సంబంధమైన పనుల వాంచవలన విచారములు వలన అణచివేయబడిన వాడై నిస్సలుడగును.

దయచేసి గమనించండి. ధనము కారణముగా విన్న వాక్యం నెరవేర లేదని కాదు. మోసపూరితమైన మనస్సును బట్టి అబద్ధాలు నమ్మట వలన తమను తాము మోసపుచ్చుకుందురు. కాని దేవుని వాక్యం దానిని జాగ్రత్తగా పాటించుట ద్వారా ప్రజలు జీవించుటకు మంచి ఫలములు ఫలించును. ఉన్నత వాగ్ధానములు ద్వారా విడుదల. కాపు ఫలకొరకు వాగ్ధానం సంతోషం, జీవితంలో సంతృప్తి అయినను విడుదల పొందుటలో విఫలులు. కొన్ని విషయములు మనలను సంతోషపరచలేవు. చాలా ధనము సమృద్ధిగా ఉంచే సంతోషం అని కొందరి జవాబు. ధనికులందరు సంతోషంగా ఉంటారని. యేసుక్రీస్తు ప్రభుల వారు చెప్పిన దానిని బట్టి చూస్తే (లూకా 12:15 ఒకని కలిమి విస్తరించుట వాని జీవనమునకు మూలము కావలెను.

నిజమైన నిత్య సంతోషం మనకు పొందుకొనుట వలనకాదు గాని ఇచ్చుట ద్వారా పొందుకుంటాం. నీవు ఎంతో పొందుకున్న నీవు తృప్తి కలిగిఉండలేవు. అన్ని కాలములలో ఇంకా కావాలనికుంటావు. దేవుడే నాకు సమస్తము అని నీవు తెలుసుకున్నప్పుడు నీవు ఇతరులకు సంతోషంగా ఇష్టపూర్వకముగా ఏమి ఆశించకుండా ఇస్తావు.

1 తిమోతి 6:17 ఇహమందు ధనవంతులైన వారు గర్విష్టులు కాక ధనమునందు నమ్మిక యుంచక సుఖముగా అనుభవించుటకు సమస్తమును దారాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యంచుడని ఆజ్ఞాపించును.

## 10. యేసు నీ కొరకు చేసిన దాని కారణముగా నీవు ధన వంతుడవు

**2 కొరింథీ 8:9**

మీరు ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురు గదా. ఆయన ధనవంతుడైయుండియూ మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను.



దేవుడు మొదటి మానవులైన ఆదాము హవ్వలను పరదైశాను వనములో ఉంచెను. అక్కడ కొదువ లేక కొరత ఉందనే ఆలోచన లేకుండా సమృద్ధియైన వసతులు వారికుండెను.

కాని దేవునికి అవిధేయులగుట వలన మానవజాతి పడిపోయెను భూమి మీదికి శాపము వచ్చెను. మనిషి పాపము చేసినతరువాత సాతాను ప్రజలలో ప్రవేశించి. దోచుకొనుటయు, చంపుటయు మరియు నాశనం చేయుచు వచ్చెను.

ఈరోజున భూమిమీద ఉన్న పేదరికం, లేమి శాపము యొక్క ప్రతిఫలం దీనివెనుక సాతాను ఉంది.

యేసు మనలను విమోచించి శాపము నుండి స్వతంత్రులుగా చేయడానికి వచ్చెను మనము ఆయన సంపదను కలిగి యుండుటకు మన పేదరికమును ఆయన తీసుకొనెను. దాని వెల యేసు, ఆయన జీవితం, మనకు స్వేచ్ఛ నిచ్చుటకు ఆయన రక్తం చిందించెను.

**హెబ్రీ 2:14బి**

ఆ ప్రకారము మరణము యొక్క బలము గల వానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు.

నీ పాపములు క్షమించుటకుమాత్రమే యేసు చనిపోలేదు కాని సాతానునుండి విడిపించడానికి మరియు పాపము వలనవచ్చిన శాపమునుండి విడిపించడానికి.

యేసు యొక్క మరణము నిన్ను శాపములన్నిటి నుండి చట్టబద్ధముగా విడిపిస్తుంది. కాని నీవు దేనికి చెందియున్నావో నీవు నిలబడి యుండాలి. నీవు ఆనందం అనుభవించుటకు యేసు వెల చెల్లించాడు ఆ హక్కుల యందు నీవు ధృడపడియుండాలి.

**1యోహాను 3:8బి**

అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.

సంపద (కలిమి) యేసు యొక్క కల్వరి బలియాగము ద్వారా కొనబడెను.

యేసు సిలువమీద పేదతనమును, లేమిని అనుభవించారు. ఆయన ఆకలిగొన్నాడు, దప్పిగొన్నారు, దిగంబరియైనాడు మరియు ప్రతీది కొదువైంది. అది ఆయన ఏదో తప్పుచేయడం వలన జరగలేదు కాని మన యొక్క విమోచనము కొరకు. ఆయన బలియాగము ద్వారా సిద్దపరచినది మనకు ఆర్ధికమయ్యెను అదే విధంగా మన యొక్క పాపక్షమాపణ మరియు స్వస్థత. యేసు సిలువ మీద మనము పొందవలసిన శాపములను తీసుకొనెను, యేసయ్య సంపాదించిన ఆశీర్వాదాల వరమును మనము పొందునట్లు.

**యెష 53:5**

మన యతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్ధమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.

యేసు నీకవసరమైనంత వెలను చెల్లించాడు నీవు మంచి జీవితమును మరియు శాంతిని పొందుకొనుటకు. సమాధానముగా అని తర్జుమచేయబడిన మాట "షాలోమ్" దీనిఅర్ధం ప్రతీ మార్గంలో మంచిగా ఉండు అని, అంతరంగ మందుండు సమాదానము కాదు కాని ఇతరులకు కనబడేదైయున్నది. మరియు ఖచ్చితముగా ఇది వస్తుసముదాయమైన అభివృద్ధి.

మనము చాలినంత కలిగి యుండులాగున యేసు చనిపోయెను ఆయన మరణము నీకొరకు అభివృద్ధిని కొనెను. నీవు జీవము కలిగి యుండులాగున ఆయన చనిపోయెను. మరియు అన్ని విషయాలలోను సంతృప్తి కలిగియుండు. (యోహాను 10:10)



**గలతీ 4:7**

కాబట్టి నీవిక దాసుడవుకావు కుమారుడవే కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు.

నీవు యేసుని అంగీకరించిన తరువాత నీవు చితికిన బిక్షకుడవు కావు. కాని సర్వోన్నతుని కుమారుడవు (యోహాను 1:12)

**హగ్గయి 2:8**

సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు వెండి నాది, బంగారు నాది.

ఒక కోటీశ్వరుని ప్రియమైన కుమారుడు చెప్పగలడు "నేను ధన వంతుడను" అని వారి జేబులలో డబ్బులు లేకపోయినకూడా. నీవు కూడా అదే విషయాన్ని చెప్పగలిగి మరియు సత్యమును చెప్పవలెను.

**కీర్త 50:12బి**

లోకమును దాని పరిపూర్ణతయు నావే

నీ యొక్క పరలోకపు తండ్రి సరిపోల్చలేనంత ధనవంతుడై యున్నాడు. ఆయన వారసుడిగా నిన్ను చేసుకొవడానికి ఆయన నిన్ను ఎన్నుకున్నాడు మరియు అన్నియు నీకివ్వడానికి.

దేవుడు మనకు యేసుని ఇచ్చినప్పుడు ఆయన మనకు అన్నియు అనుగ్రహించెను. ఎందుకనగా ప్రతీది యేసుకు చెందినవే. (రోమా 8:32, హెబ్రి 1:2)

**2 పేతు 1:3**

తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచిన వానిగూర్చిన అనుభవ జ్ఞానమూలముగా ఆయన దైవశక్తి జీవము నకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున.

దేవుడెప్పుడో మనకిచ్చియున్నాడు. ఇప్పుడు విశ్వాసము ద్వారా ఆయన

ఆశీర్వాదములు ఎలా పొందుకో వాలో అది మనపై ఉంది. మరియు సాతాను దేవుని ఆశీర్వాదములను మనజీవితాలలో నుండి మరియు కుటుంబాలలో నుండి దొంగిలించకుండా జాగ్రత్తపడాలి.

దేవుడు చెప్పింది నమ్మటానికి నీచేతికి డబ్బులు వచ్చేంత వరకు వేచి చూడనవసరములేదు. ఆయన నీకెల్లప్పుడు సమృద్ధిగా ఇస్తాడు అని నిశ్చయత కలిగియుండాలి అప్పుడది నిన్ను ధనవంతునిగా చేయును.

పరలోక తండ్రి చెప్పుని యేసుక్రీస్తు చెప్పెను.

**దేవుని చిత్తము :** ధనము వలన నీవు క్రింది వానిగా ఉండాలని కాదు. నీవు దేవుని బిడ్డవు గనుక నీ ప్రతీ అవసరతను ఆయన కృపలో సమకూర్చును నీవు వాక్యానుసారముగా పనిచేయునప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు నిన్ను నడిపించును. ఏ కొదువ లేకుండా తన ధన సమృద్ధిలో నుండి నీకనుగ్రహించి అనేక మందికి ఆశీర్వాదకరముగా నిన్ను దీవించును. నీవు దేవుని పట్ల నమ్మకముంచి విధేయత కలిగి ఆకాశము క్రింద ఆయన ఒక్క ఆలోచన నిన్ను భయసంపన్నునిగా చేయును.

## 11 ఇప్పుడు నీవు ఇచ్చువాడవైయున్నావు

నీ తండ్రియైనదేవుడు ఇచ్చువాడుగా ఉన్నాడు కనుక నీవును ఇచ్చువాని వలె ఉండాలి. ఇచ్చుట అనేది ప్రేమకార్యము మరియు విశ్వాస కార్యము. దేవుని బిడ్డగా ఎప్పుడూ తీసుకొనే వాడిగా ఉండొద్దు కాని ఇచ్చె వానిగా ఉండు.

సాతాను రాజ్యము స్వార్ధపూరితమైన రాజ్యమై ఉన్నది. అందువలన అది తీసుకొనుటను వ్యవహరించును. దేవుని రాజ్యము ప్రేమరాజ్యమైయున్నది కనుక అది ఇచ్చుటను వ్యవహరించును.

యేసుని నిజముగా వెంబడించేవారు ఇతరుల పట్ల వారికున్న గొప్ప ప్రేమ వలన తెలియబడుదురు (అది ఇచ్చుట ద్వారా) (యోహాను 13:35)



దేవుని బిడ్డవలె పరిపూర్ణమైన స్వేచ్ఛాచట్టము ద్వారా జీవించాలి. ఇచ్చుట ద్వారా నీవు ఏది విత్తుతున్నావో దానిని దేవునినుండి రెండింతలు కోయుచున్నావు. నీవు ఇస్తుండగా దేవుడు దానిని చూస్తాడు అది నీకివ్వబడు తుంది.

**లూకా 6:38**

ఇయ్యుడి అప్పుడు మీకియ్యబడును, అణిచి, కుదిలించి, దిగజారునట్లు నిండుకొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను.

బైబిలు భోదిస్తుంది ఇచ్చుటనేది విత్తనమును విత్తుట అయిఉన్నవి. అది నీ జీవితానికి తిరిగి గొప్ప పంటను ఇస్తుంది. నీవు ఎక్కువ అవసరాలు కలిగియున్నావు. నీ భవిష్యత్తు కొరకు చాలా ప్రాముఖ్యమైన నాటబడే విత్తనం ఉంది. అందువలన ఇవ్వడం ప్రారంబించు. ఈ రోజే.

**2కొరింథీ 9:6,8,11**

కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును. సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును.

మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధి గలవారై ఉత్తమమైన ప్రతీ కార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపను విస్తరింపచేయగలడు.

మీరు ప్రతి విషయంలో పూర్ణౌధార్యభాగ్యము కలుగునట్లు మీ నీతి ఫలములు వృద్ధి పొందించును.

ధనవంతులైనవారు ఉచితంగా ఇవ్వగలరు. చింతించకుండా వారి అవసరాలు ఎలా తీర్చబడతాయి, ఎందుకనగా వారికి సమృద్ధిగా ఉన్నది కనక. క్రీస్తునందు నీవు ధనవంతుడవని గ్రహించినప్పుడు పరలోకము నీకు తిరిగి ఇస్తుంది అప్పుడు నీవు కూడా సంతోషంతో ఉచితంగా ఇవ్వగలవు.

**గలతీ 6:10**

కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారి యెడలను మేలుచేయుదము.

ఇవ్వడానికి ఏమిలేదు అని నీవు ఆలోచించవచ్చు కాని నీవు ఒకటి కలిగియుండు : దేవుని ఆశీర్వాదము.

మీయొక్క అతి ప్రాముఖ్యమైన వరము. ఏదనగా ఇతరులతో దేవుని యొక్క ప్రేమను పంచుకోవడమే మరియు విడుదలను కూడా. కొందరు ఇతరులకు సేవచేయుటలో తమ జీవితాన్నిస్తున్నారు. ప్రత్యేకంగా వారు యేసుని గూర్చి శుభవార్తను పొందుకొనులాగున కొంచెం ఇచ్చుట అనేది. ధనము కంటే ఎక్కువ విలువైనది. దేవుని బిడ్డగా, నీవు ఇతరుల కొరకు ప్రార్ధించగలగాలి అప్పుడు వారు దీవించబడతారు. రోగగ్రస్తులమీద నీవు చేతులుంచినప్పుడు వారు బాగుపడుదురు.

**సామెతలు 19:17**

బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు. వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును.

నీకివ్వబడినదానిని అవసరతలో ఉన్నవారికి సహాయం చేయుటకు ఉచితంగా ఉపయోగించు.

## 12 పరిశుద్ధాత్ముడు నీకు సహయుడైయున్నారు

**యోహాను 14:26**

ఆదరణకర్త అనగా తండ్రినామమున పంపబోవు పరిశుద్దాత్మ సమస్తమును మీకు భోదించి నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకము చేయును.

**యోహాను 14:16**

నేను తండ్రిని వేడుకుందును మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన



వేరొక ఆదరణకర్తను మీకనుగ్రహించును.

పరిశుద్దాత్ముడు మమ్ములను ఎడబాయడు లేక విడువడు. ఆయనెల్లప్పుడు నీ మార్గములో కాపాడుటకు నీతో ఉండును.

**హెబ్రీ 13:5,6**

ధనాపేక్ష లేనివారై మీకు కలిగిన వాటితో తృప్తిపొంది యుండిడి. నిన్ను "ఏమాత్రమును విడువను" నిన్ను "ఎన్నడు ఎడబాయను" అని ఆయనే చెప్పెను గదా.

కాబట్టి ప్రభువు నాకు సహాయుడు నేను భయపడును నరమాత్రుడు నాకేమి చేయగలడు?

**రోమా 8:11ఎ**

మృతులలో నుండి యేసుని లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల.

**యోహాను 16:13**

సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యం లోనికి నడిపించును.

**1కొరింథీ 3:16**

మీరు దేవుని ఆలయమైయున్నారనియు దేవుని ఆత్మ మీలో నివశించుచున్నాడనియు మీరెరుగరా.

దేవుని ఆత్మ మీ లోపల నివసిస్తున్నాడు. లోపలనుండే మిమ్మును, నడిపిస్తున్నాడు. సర్వశక్తుడైన దేవుని ఆత్మ, సృష్టికర్త, అందరిని పోషించువాడు, నీయందు నివసిస్తున్నాడు.

నీవు యేసుని పోలియుండవలెనని దేవుని ప్రణాళికయైయున్నది. (లూకా 6:40, రోమా 8:29, 1యోహాను 3:2) నీయందు నివసించుచున్న దేవుని ఆత్మ ద్వారా సమస్తము సాధ్యము కాగలవు. (కొలస్సి 1:27)

## 13. దేవుని మాట, బైబిలు నీ విజయం కొరకు బోధించు చున్నది

**యెహోషువ 1:8**

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు భోదింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడి ఉన్న వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రులు దానిని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తించెదవు.

ప్రతీ సమస్యకు దేవుడే జవాబు. దేవుని జ్ఞానము దేవుని వాక్యమై యున్నది.

బైబిలు దేవుని వర్తమానమైయున్నది, ఆయన ప్రేమహృదయంలో నుండి నీకివ్వబడెను. నీవు సత్యమును తెలుసుకొను లాగునను మరియు నిజమైన వున్నది మీద నీ జీవితమును కట్టుకొనులాగునను. నిన్ను అణగ గొట్టుటకు బైబిలు ఇవ్వబడలేదు కాని నిన్ను లేవనెత్తుటకొరకే. నిన్ను సంకెళ్ళలో ఉంచుటకు కాదు కాని స్వతంత్రునిగా చేయుట కొరకే.

దేవుని యొక్క బోధనలును వెంబడించినప్పుడు అన్ని విషయాలు నీ యెడల మంచిగా ఉండును.

## 14. నీ జీవిత నడిపింపును నీ మాటలే నిశ్చయించును

**యాకోబు 3:2-5**

2 అనేక విషయాలలో మనమందరము తప్పిపోవు చున్నాము ఎవడైనను మాటయందు తప్పని యెడల అట్టివాడు లోపము లేనివాడై తన సర్వ శరీరమును స్వాదీనమందుంచుకొన శక్తిగల వాడును.

3 గుర్రములు మనకు లోబడుటకై నోటికి కళ్ళెము పెట్టి వాటి శరీర మంతయు త్రిప్పుదుము గదా.



4 ఓడలను కూడా చూడుడి, అవి ఎంతో గొప్పవై పెనుగాలికి కొట్టు కొని పోబడినను, ఓడ నడుపువాని ఉద్దేశము చొప్పున మిక్కిలి చిన్నదగు చుక్కాని చేత త్రిప్పబడును.

5 అలాగుననే నాలుక కూడా చిన్న అవయువమైనను బహుగ అదరి పడును ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగుల బెట్టును.

అనుమానపు మాటలు మాట్లాడుట మీరు లోకము నుండి తర్ఫీదు పొందియున్నారు మరియు ఓటమి, కొదువ కూడా. కాని దేవుని వాక్యము మీ ఉద్దేశ్యములను మార్చుతుంది. కనుక మీ మాటలు దేవునికి అంగీకారంగా ఉండాలి. నీవు దేవునితో సమ్మతించినప్పుడు నీవు దేవుని ఆశీర్వాదము మరియు సహాయము పొందుకుంటావు.

నీ నాలుక మాట్లాడే మాటలు ద్వారా నీ జీవిత నిర్వాహణ నిశ్చయించ బడుతుంది. అది ఓడ ఎలా వెళ్ళాలో నడిపించే చుక్కాని వలె. నిన్ను గమ్యానికి చేర్చడానికి మాటలు కారణం కాకపోవచ్చు కాని ఆనడిపింపు లోనికి నీపై లక్ష్యముంచును. ఆ నడిపింపులో నీవు ఉంటే నీవక్కడికి చేరుకుంటావు.

**మార్కు 11:23**

ఎవడైనను ఈ కొండనుచూసి నీవు ఎత్తబడి సముద్రంలో పడవేయ బడుమని చెప్పి. తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను.

యేసు చెప్పాడు నీవు జెప్పినది నీవు పొందుతావు నీవు నమ్మినట్లైతే. కాని ఆయన చెప్పలేదు నీవు ఏదైతే చెప్పావో దానిని వెంటనే పొందుతావని. ఆయన మనతో చెప్పుచున్నాడు. నీవు చెప్పిన మాటలు నీ జీవితకాలమును సరిచేస్తుంది. నీవు చెప్పేదానిని నీవు పొందుకుంటావు (ఫలితముగా) నీవు నమ్మక ముంచుతూంటే.

నీవు మాట్లాడేదే నీ జీవితంలో ఏమి పొందుకుంటావో నిర్ణయిస్తుంది. ఇది ఇశ్రాయేలు ప్రజలపట్ల అలాగే చేసింది బైబిలు చెప్పుతుంది వారి అనుభవాలు మనకు పాఠములు. (1 కొరింథీ 10:11)

**రోమా 10:10**

ఏలననగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయంలో విశ్వసించును రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.

రక్షణ (అర్థము విడుదల) మన నోరు మాట్లాడిన దాని నుండియు మన హృదయమందు నమ్మే దాని నుండి వచ్చు ఫలితం.

ఎంతో బలముగా నమ్మి నీ మాటలు వివరించు అంతే శక్తితో అవి నిన్ను నీ గమ్యానికి ఎంతో వేగముగా ముందుకు నడిపిస్తాయి.

కాని నీవు పూర్తిగా మాటలను నమ్మకపోయినప్పటికి పరిహాసముగా మాత్రమే తెలియజేస్తే ఆ నడిపింపులోనే నీ జీవితంఉంటుంది ఎందుకంటే సాతాను దుర్బుద్ధియైన న్యాయవాదియై యుండి నీ మాటలను కనిపెడు తున్నాడు. ఏదైన చట్టబద్ధమైన లోపం వారికి దొంగిలించే హక్కునిస్తుంది, చంపడం మరియు నాశనం నీ జీవితంలోనికి వస్తుంది.

**ద్వితి 30:19**

నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుట నుంచి భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను.

ఆశీర్వాదము/శాపము/మరణమా లేక జీవమా నీవు ఎన్నుకోవాలి. నీ మాటలు ద్వారా నీ ఎంపికను లేక నిర్ణయాన్ని తెలియజేయాలి.

దేవునిని వెంబడించుటకు నీవే నిర్ణయించుకోగలవు లేక సాతానును వెంబడించుటకు నీవే ఎన్నుకోగలవు. నీ మాటల ద్వారా నీ నిర్ణయాన్ని తెలుపుచున్నావు మరియు ద్వారమును ఒకరికో లేక ఇంకొకరికో తెరుచు చున్నావు.



నీ మాటలు అనుమానము, ఓటమి, లేమి అయినట్లైతే నీవు సాతానుకి నిన్ను దోచుకోవడానికి అవకాశమిస్తున్నాను.

## 15 దేవుని వాక్యమును మాట్లడడం నీయొక్క ఆయుధం

**ఎఫెసీ 6:17**

మరియు రక్షణ అను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనిడి.

ఆత్మా ఖడ్గము లేక ఆయుధము, బల్లమీద పెట్టిన బైబిలు వంటిది కాదు కానీ దేవుని వాక్యము విశ్వాసి ద్వారా పలుకబడెను.

ఒక ఆయుధము ఎవరైన శత్రువుకి వ్యతిరేకముగా మేలును పొందుటకు ఉపయోగించబడును. నీ యొక్క శత్రువు అపవాది కనుక నీవు దేవుని వ్యాక్యమును మాట్లాడాలి నీ శత్రువు యొక్క అబద్దాలను గద్దించడానికి.

నీ యుద్ధము శరీరులతో కాదు కాని దురాత్మల సమూహంతో నీవు అభివృద్ధి చెందుటకు మరియు జయించుటకు నీవు ఆత్మయు ఆయుధములు ధరించాలని కోరబడుతుంది.

నీ ఆయుదము దేవుని వాక్యమును మాట్లాడుట. నీవు దానిని “తీసుకోవాలి” మరియు దానిని ఉపయోగించాలి. అదిప్రభావవంతమైన ఆయుధముగా ఉండుటకు వాక్యమును విశ్వాసముతో ధైర్యముగా మాటలాడవలెను.

యేసయ్య నీ కొరకు అపవాదిని ఓడించెను. కాని దేవునితో సమ్మతించి నిలువబడి ఆ ఓటమిని అమలు చేయాలి. అప్పుడుమాత్రమే నీ జీవితంలో యేసుయొక్క విజయాన్ని చూస్తావు.

దేవుని వాక్యము చెపుతున్నవాటిని చెపుతూ ఉండు ఏది అనేదికాదు. నీ విశ్వాసం కొరకు నీ పోరాటంలో ఉన్నావు. అపవాది నీ విశ్వాసాన్ని

దొంగిలించి దేవునిని అనుమానించేటట్టు కోరుకుంటుంది. దేవుని వాక్యము నిజము కాదని దేవుడు తన మాటను నిలుపుటకు నమ్మకస్తుడు కాడని నిన్ను ఆలోచించువానిగా చేయుటకు అపవాది ప్రయత్నిస్తాడు.

**హెబ్రీ 10:23**

వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మనమొప్పుకొనినది నిర్భలముగా పట్టుకొందుము.

వాక్యమును మాట్లాడుటకు గట్టిగా వ్రేలాడు ఎందుకనగా దేవుని వాక్యమును మాట్లాడుట, నమ్మికయుంచుట అపవాదికి ఇష్టం ఉండదు. దేవుడు చెప్పుచున్నది నీవు చెప్పవద్దా అని శోదించడం మొదలుపెడుతుంది. విసుగుచెంది అనుమానింప పడడం అది చాలా తేలిక కాని యుద్ధమును గెలవటానికి మనము స్ధిరంగా నిలువబడాలి.

జయించుటకు బైబిలు నుండి విశ్వాసపు మాటలు నీవు కొనసాగించాలి.

యేసు నీకు మాదిరిగా ఉండెను వ్రాయబడిన దేవుని వాక్యములును మాట్లాడుట ద్వారా సాతాను దారులను ఎలా జయించాలో చూపించబడుతుంది.

**మత్త 4:3–4**

ఆశోదకుడు ఆయన యొద్దకు వచ్చి నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళు రొట్టెలగునట్ల ఆజ్ఞాపించుమనెను.

అందుకాయన – మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతీమాట వలను జీవించును అని వ్రాయబడి యున్నదనెను.

శోదించబడినప్పుడు యేసు అపవాదిని గద్దించుటకు అతీతమైన శక్తులను ఉపయోగించలేదు. అపవాదికి యేసు లిఖించబడిన వాక్యమును ఉదహరించెను.



గమనించండి యేసుని శోధించడానికి అపవాది ఎలావచ్చెను – ఆలోచనతో – ఆలోచన వ్రాయబడిన దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా, తరువాత యేసు బైబిలునుండి ఉదహరించాడు. అపవాది కూడా బైబిలు నుండే ఉదహరించెను కాని అర్థాన్ని మెలిపెట్టింది. యేసు బైబిలునుండి వేరొక వచనాన్ని చూపి సమాదానమిచ్చారు.

మత్తయి 4:1–11 లో వ్రాయబడిన బాగాన్ని పూర్తిగా చదివినట్లైతే వ్రాయబడిన దేవుని వాక్యాన్ని చూస్తావు. అది రక్షణకు మాత్రమే యేసయ్య అపవాదికి వ్యతిరేకంగా ఉపయోగించాడు.

శోదనను నీవు జయించబోతూ ఉన్నట్లైతే మరియు విజయంలో నడుస్తూ నీవు యేసు యొక్క మాదిరిని వెంబడించాలి మరియు అపవాదికి బైబిలు నుండి ఉదహరించాలి. వేరే మార్గము ఇక లేదు.

అవి బైబిలుకి సమ్మతించి లేవు అనే ఆలోచనలు వచ్చినప్పుడు అలాంటి ఆలోచనలకు వెనుక ఉన్నటువంటి అపవాదితో వాక్యమును మాట్లాడాలి.

**మత్తయి 4:10**

సాతానా పొమ్ము ప్రభువైన నీదేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను.

యేసు నేరుగా అపవాదితో మాట్లాడెను. మరియు నీవుకూడా అలాగే చేయాలి. మానవులకు భూమి మీద అధికారము కలదు మరియు అధికారము మాటలు ద్వారా అభ్యసించబడింది.

## 16. అపవాది నీ శత్రువైయున్నాడు

ప్రజలు నీ శత్రువులు కారు, కొన్నిసార్లువారు శత్రువుల వలె వ్యవహరిస్తారు. కాని వారు కాదు. వారు చీకటి సంబంధులు మాత్రమే వారు మార్గములు తప్పి అపవాదిచే ప్రభావం చూపబడినవారు.

**ఎఫెసి 6:12**

ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదుగాని ప్రధానుల తోను అధికారాలతోను ప్రస్తుత అందకార సంబందులకు లోకనాధులుతోను, ఆకాశమండలమందున్న దురాత్మాల సమూహములతోను పోరాడుచున్నాము.

**యోహాను 8:44**

మీరు మీ తండ్రియగు అపవాది సంబందులు మీ తండ్రి దురాశలు నెరవెర్చగోరుచున్నారు ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచిన వాడు కాదు, వానియందు సత్యమే లేదు. వాడు అబద్దమాడినపుడు తన స్వభావమును అనుసరించియే మాటలాడాను. వాడు అబద్దికుడును అబద్దమునకు జనకుడైయున్నాడు.

అపవాది అబద్దికుడు మరియు దొంగ వాడు భయము మరియు అనుమానమును అనే ఆలోచనలతో పోరాడతారు. అలాంటి ఆలోచనలను మనము గద్దించాలి మరియు వాటితో మాటలాడుటకు తిరస్కరించాలి.

**2కొరింథీ 10:4**

మా యుద్దోపకరణములు శరీర సంబందమైనవి కావుగాని దేవుని ఎదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలముకలవై యున్నవి.

మనము విశ్వాసము ద్వారా దేవుని యొక్క సిద్దపాటును పొందు కొంటున్నాము. దేవుడు చెప్పిన దానిని మనము నమ్మాలి మనము ఆయన యందు నమ్మిక యుంచాలి. మనము అపవాదిని ప్రవేశించనీయ కూడదు ఎందుకంటే అపనమ్మకము మరియు అనుమానము ద్వారా మనలను దోచుకుంటాడు.

**యోహాను 10:10**

దొంగ దోచుకొనుటకును హత్యచేయుటకును మరియు నాశనము చేయుటకు వచ్చునుగాని మరి దేనికిని రాడు. నేనైతే వారికి జీవమును అది సమృద్దిగా కలుగుటకు వచ్చియున్నాను.



మనము విశ్వాస పోరాటములో చిక్కుకొని ఉన్నాము (1తిమో 6:12) అందువలన మనము విశ్వాసమును చేతపట్టుకొనుటకు పోరాడవలసి యున్నది.

అందువలన మనమేదైన కొదువు కలిగి ఉంటే అది సాతాను వలననే దొంగిలించబడుతుంది మన కొరకు యేసయ్యే వెలపెట్టికొన్నది.

మనము సాతాను యొక్క ఓటమిని అమలు పరచాలి. ఇంకెప్పుడు దేనిని అపవాది నీ యొద్ద నుండి దొంగిలించనియ్యరాదు.

## 17. అపవాది మీద నీవు అధికారము కలిగి యున్నావు వాడి బలమంతటి మీదను వాడి కార్యములన్నిటి మీదను

**లూకా 10:19**

ఇదిగో పాములను, తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారాము అనుగ్రహించియున్నాను ఏదియు మీకెంతమాత్రము హానిచేయదు.

**మార్కు 16:17**

నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు జరుగును. ఏమనగా నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు.

**యాకోబు 4:7బి**

అపవాదిని ఎదురించుడి అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును.

యేసు భూమిమీద ఆయన ఆధికారమును ఉపయోగించుటకు నీకు అధికారము (లేకబాధ్యత) ఇచ్చెను.

ఈ లోకములో యేసు ఉన్నతమైన అధికారము కలిగియున్నాడు, ఆయన మేలు కొరకు కాదు కాని మన లాభము కొరకే.

**ఎఫెసి 1:22**

దేవుడు సమస్తమును క్రీస్తు అదికారము క్రింద ఉంచి సమస్తముపైన ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను

యేసునందు విశ్వాసిగా నీవు ఆయన సంఘంలో భాగస్తుడవు నీవు చెడును యేసు నామముతో ఆపు చేయగలవు.

**ఫిలిప్పీ 2:10**

భూమిమీద ఉన్నవారిలో గాని భూమిక్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లు.

దేవుని చిత్తమును తెలుపుటకు నీవు యేసుక్రీస్తు నామములో అధికారమును అభ్యసించాలి. భూమిని పరలోకం వలె దిద్దాలి. (మత్తయి 6:10)

రోగము అనేది అపవాదిచే భాదింపబడేది (అపొ.కా. 10:38)

మరియు ప్రాధమిక కారణము ఆర్ధికపరంగా నలిగిపోవుట.

ఇప్పుడు నీవు రోగముల మీదను మరియు దెయ్యముల మీదను యేసుక్రీస్తు నామములో అధికారము కలిగియున్నావు.

**లూకా 9:1**

ఆయన తన 12మంది శిష్యులను పిలిచి సమస్తమైన దయ్యములమీద శక్తిని అదికారమును రోగములను స్వస్థపరుచు వరమును వారికనుగ్రహించి.

**మత్తయి 10:8**

రోగులను స్వస్థపరచుడి చనిపోయిన వారిని లేపుడి కుష్టురోగులను శుద్దులుగా చేయుడి దెయ్యములను వెళ్ళగొట్టుడి ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి.

కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను కొత్త శిష్యులుగా చేయుడి అని



యేసు ఆజ్ఞాపించెను. యేసయ్యా మొదటి శిష్యులకు బోధించినదే వారు చేయుదురు యుగ సమాప్తివరకు (మత్తయి 28:19-20)

అందువలన నీవు దెయ్యములను రోగములను ఆయన నామంలో వెళ్ళగొట్టగలవు.

## 18. నీవు ప్రార్దన చేయుటకు అద్భుతమైన మార్గమును కలిగియున్నావు

మంచి, చెడు అను ఆత్మీయ పోరాట మధ్యలో నీవు జన్మించియున్నావు. ఆ పోరాటము ప్రజల యొక్క మనస్సులు మరియు హృదయముల కొరకై యున్నది. యేసయ్యా ఎప్పుడో మన శత్రువైన అపవాదిని కల్వరిలో 2000 సంత్సరాలకు పూర్వమే ఓడించాడు. కాని అనేక మంది అజ్ఞానమువలన ప్రజలు చీకటిని మరియు చెడును ఎంచుకొన్నప్పుడు అపవాది ఇంకను వ్యవహరిస్తున్నాడు.

దేవుడు భూమిని సృష్టించి దాని మీద మానవజాతికి అధికారమిచ్చాడు. కనుక చట్టమునకు వ్యతిరేకముగా భూమి మీద జోక్యం చేసుకోవడానికి దేవుడు ఎంచుకోవడంలేదు మనము ఇది చేయి తండ్రి అని అడిగితే తప్ప భూమిమీద ఎలా ఉండాలో మరియు సహాయంచేయమని అడిగేదే ప్రార్ధనై యుంది. అయితే మనము జ్ఞానములోను అర్ధం చేసుకొనుటలోను పరిమితులు కలిగియున్నాము. ఎలా ప్రార్ధించాలో లేక ఖచ్చితంగా దేనికొరకు ప్రార్ధించాలో మనమెల్లప్పుడు తెలుసుకోనవసరం లేదు. అయితే దేవుడు తన జ్ఞానము వలన పరిపూర్ణంగా ప్రతి విశ్వాసి ఎలా ప్రార్ధించాలో మార్గమును సిద్దపరిచాడు. క్రొత్తభాషలు అద్భుతంగా మాట్లాడుట వలన.

**మార్కు 16:17**

నమ్మిన వారివలన ఈ సూచన క్రియలు కనబడును ఏవనగా నా నామమున దెయ్యములను వెళ్ళగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడుదురు.

ఈ అద్భుతంగా ప్రార్థించే మార్గాము సహజంగా తెలిపేదేమంటే "నాలుకలు మాట్లాడుట" ఎందుకంటే నాలుకలు పాత ఇంగ్లీషు పదము అది భాషలు కొరకు ఉపయోగింపబడెను. అది మామూలుగా క్రైస్తవ విశ్వాసి సహజంగా మాట్లాడగలడు పూర్తి ఆధీనంలో కాని వారికి తెలియని భాషలో స్పష్టంగా మాట్లాడుట.

ఇది ఎలా పనిచేస్తుంది నీలో నివసిస్తున్న పరిశుద్ధాత్ముడు నీ ఆత్మకు మాటలునిస్తాడు (అంతరంగ పురుషుడు) నీ ఆత్మ ఆమాటలు పలుకును, నీ మనసు అంతటిలో నుండి.

**1కొరింథీ 14:14**

నేను భాషతో ప్రార్ధన చేసినయెడల నా ఆత్మప్రార్ధన చేయును కాని నామనస్సు ఫలవంతంగా ఉండదు.

నీమనస్సు ఆ మాటల స్పష్టత నివ్వలేదు లేక ఏమి మాట్లాడాలో నిర్ణయించలేదు. ఇంకను నీవు ఎప్పుడు పూర్తి ఆధీనంలో నిలిచియుండాలి. నీవు నీ స్వంత భాషలో మాట్లాడునంతవరకు నీవు ప్రారంభించగలవు ఆపుచేయ గలవు నీ నిర్ణయం నీవెప్పుడూ మాట్లాడుటకు పరిశుద్ధాత్మచేత బలవంతము చేయబడదు.

**1కొరింథీ 14:15**

కాబట్టి ఆత్మతో ప్రార్ధన చేతును మనస్సుతోను ప్రార్ధనచేతును.

ఆ ఆత్మతో ప్రార్ధన చేయుట దానిని గమనించండి (దీనియొక్క సంపూర్ణ మైన అర్ధం భాషలతో మాటలాడుట) నీ స్వభాషలో నీ మనస్సుతో ప్రార్ధించుట.

పరిశుద్ధాత్ముడు నీకొరకు బాషలతో మాట్లాడడు, పరిశుద్ధాత్మాచేత నీ మనస్సుకు ఇవ్వబడిన మాటలను నీవు పలుకవలసియున్నది. భాషలతో మాట్లాడుట అనగా నీవెప్పుడు నేర్చుకొనని భాషని నీ ఆత్మమాటలాడుచున్నది.



పరిశుద్ధాత్ముడు నీ లోపలఉండి నీవు మాట్లాడుటకు మాటలనిచ్చును. ఎందుకనగా నీమనస్సు ఇటువంటి ప్రార్ధనను నడిపించలేదు. దీనికి జవాబు ఉందో లేదోయని ఇది పరిపూర్ణమైన ప్రార్ధనైయుందా అనే ప్రశ్నలేదు, ప్రతివిధమైన అనుమానము నుండి, అప నమ్మకమునుండి మరియు భయము నుండి స్వేచ్ఛగా ఉండు.

ఈ వరము యేసు క్రీస్తు నందు విశ్వాసముంచిన ప్రతీ ఒక్కరికి ఉచితముగా సిద్ధము చేయబడింది ఇది ఏదో నీవు సంపాదించుకొన్నదికాదు కష్టపడిందీకాదు. కాని దేవుని యొక్క ప్రతీ వరము విశ్వాసము వలననే పొందవలెను. కాని దేవుడు ఆయన వరములను ఎవరిమీద ఒత్తిడిచేయడు.

**ఎఫెసీ 6:17**

మరియు రక్షణను శిరస్త్రాణమును దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనిడి.

ఆత్మ వలన ప్రతి సమయమందును ప్రతివిధమైన ప్రార్ధనను విజ్ఞాపనను చేయుచు ఆవిషయమై సమాస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువుగా ఉండిడి.

మన యొక్క ఆత్మీయ ఆయుధము (ఆత్మఖడ్గము) దేవుని వాక్యమును మాట్లాడుచున్నది. మనము దానిని బైబిలు నుండి ఉదహరించింది కావచ్చు లేక పరిశుద్ధాత్ముడు మనము మాట్లాడుటకు ఇచ్చుమాటలను మనము భాషలలో మాట్లాడగలము. రెండు మార్గములు మన ఆత్మీయ ఆయుధమును ఉపయోగిస్తున్నవి.

దేవునిచే మనకివ్వబడిన మాటలను ఆ రెండు మాట్లాడుచున్నవి.

అపవాది యొక్క బలమంతటి మీద మాటలాడుటకు మనము అధికారము కలిగియున్నాము. కాని ప్రార్ధన యందు దేవునితో మాటలాడుట వలన కూడా మనము అపవాదితో పోరాడగలము. యుద్ధభూమిలో ఉన్న

సైనికుడు ఇతరుల సహాయం కొరకు ఫోన్ చేసినట్లుగా దేవుడు ఆయన దూతలను పంపుచున్నాడు లేక ఇతర క్రైస్తవులను నీకు సహాయంగా నీ ప్రార్ధనకు బదులుగా పంపుచున్నాడు.

నీవు భాషలతో ప్రార్ధన చేసినప్పుడు నీ మాటలు ఖచ్చితంగా త్రోవ చూపును మరియు ప్రతీసారి నీ లక్ష్యమును కొట్టును ఆవిధంగా సాతాను పారిపోవును మరియు నీవు జయము పొందుదువు.

ఏవిశ్వాసియైన భాషలతో ప్రార్ధన చేయుట సాతాను ఎందుకు ఇష్టపడడో నీవు అర్ధం చేసుకోవాలి ఎందుకనగా ఖచ్చితంగా ప్రార్ధించుటకు ఇదియే సరియైన మార్గము. ప్రతీ కచ్చితమైన ప్రార్ధనకు ఎల్లప్పుడు సమాదాన ముంటుంది (1యోహాను 5:14–15) మరియు ఆ జవాబు చీకటి శక్తుల వెనుక ఎల్లప్పుడు ఉంచబడుతుంది.

కొరింధి పట్టణంలో ఉన్న విశ్వాసులందరి కంటే ఎక్కువగా భాషలలో మాటలాడిన పౌలును మనము అనుకరించవలసిన అవసరముంది.

**1కొరింథీ 14:18**

నేను మీ అందరికంటే ఎక్కువుగా భాషలతో మాట్లాడుచున్నాను.

నీస్వంత భాషలో నీవు "అధికముగా" ప్రార్ధన చేయుగలగలేకపోతే నీవుకూడా ఆత్మీయ భాషలో అధికముగా ప్రార్ధన చేయలేవు. ఇది నీ సంక్షేమమునకు ప్రాణాధారము మరియు దేవుని రాజ్యమును భూమిమీద అనుభవజ్ఞులు చాలామంది మనకు చెప్పుచున్నారు ఏమనగా 5000 కంటే ఎక్కువ వేర్వేరు భాషలు భూమి మీద ఉపయోగించబడెనని అవి ఎవరికి తెలియవు అందువలన నీయొక్క శక్తివంతమైన ప్రార్ధన ఒక గొప్ప భాషగా నీకు వినబడకపోయినట్లేతే నీవు విసుగు చెందవద్దు దానంతటి తరువాత ఆభాషమీద నీవు నేర్పరివికాదు మరియు నీకు నీవు మాట్లాడు కోవడం లేదు అని జ్ఞాపకముంచుకో కాని దేవునికి. అందువల్ల ఆభాష నీకెలా వినబడుతుందో అనే విషయం కాదు. విశ్వాసంతో ధైర్యంగా మాట్లాడు



ఆత్మఎలాంటి మాటలు నీకిచ్చుచున్నదో దానిని నీవు కొనసాగించు, అది నీ స్వంతంగా చేసే దానిని నీకు తేటగా తెలియజేయును.

పరలోక మందున్న మాతండ్రి నీ పరిశుద్ధాత్మను నన్ను నింపినందుకు నీకు వందనములు యేసునందు అట్లే నమ్మిక యుంచియున్నాను. మార్కు 16:17 లో నీ వాక్యము ప్రకారము ఇప్పుడు నేను క్రొత్తభాషలు మాటలాడ గలను. మరియు పరిశుద్ధాత్ముడు నేను మాటలాడడానికి మాటలునిస్తాడు. అందువల్ల ఇప్పుడే విశ్వాసంతో నా స్వరము నెత్తి నీ విచ్చే మాటలను ధైర్యముగా మాట్లాడుట ప్రారంభిస్తాను (ఇప్పుడు దీనిని చేయి)

## 19. స్వస్థత పరిచర్యఎలా?

ప్రతి విశ్వాసి దెయ్యములను వెళ్ళగొట్టుటకు మరియు రోగులను స్వస్థపరచుటకు అధికారము కలదు.

**మార్కు 16:17–18**

నమ్మిన వారియెడల ఈ చూచక క్రియలు కనబడును ఏవనగా నా నామమున దెయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్త భాషలు మాటలాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు మరణకరమైనది ఏది త్రాగినను అది వారికి హాని చేయదు రోగులమీద చేతులు ఉంచినప్పుడు వారు స్వస్థతనొందుదురని వారితో చెప్పెను.

పాములను ఎత్తిపట్టుకొనుటకు లేక హాని కలగదని విషము త్రాగుట వీటిని నిరూపించుటకు నీవెప్పుడు ప్రయత్నించకు. ఈ లేఖన భాగము యేసు యొక్క సువార్తను ప్రకటించుటకు లోకములోనికి వెళ్ళుచున్న విశ్వాసుల ననుసరించియై యున్నది. మనము చేస్తూ ఉండగా దేవుని వాగ్దానము ఇది, ఏదీ మనలను ఆపలేదు, దేయ్యములు గాని, ప్రమాదకర జంతువులు లేక విషపూరితమైన ఆహారము మరియు నీళ్ళు. పౌలు పామువలన హాని కలుగకుండా తన చేతిని జాడించెను (అపో. 28:3–6) ఈ భాగమునకు ఇది సరిగ్గా సరిపోతుంది.

**యోహాను 14:12**

నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మరి నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.

యేసు చెప్పెను ఆయన యందు నమ్మికముంచిన వారు ఆయన చేసినట్టే చేయుదురు. రోగులను స్వస్థపరచుటయు.

**అపొ.కా. 10:38**

అదేదనగా దేవుడునజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించినదియే దేవుడు ఆయనకు తోడైయుండెను గనుక మేలు చేయుచు అపవాదిచేత పీడింపబడిన వారందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

దేవుడిప్పుడు నీతో ఉన్నాడు. నీ చుట్టూ ఉన్న అనేకమంది ప్రజలు అపవాదిచేత బాధింపబడు చున్నారు. వారిని విడిపించుటయే నీపనియై యున్నది.

నీవు దానిని యేసు నామములో చేయాలి దీని అర్థం ఆయనకు బదులుగా చేస్తున్నాము. ఇది అంత కష్టమైనది మాత్రము కాదు కాని చేయుటకు సులువైనది.

రోగముతోను, దెయ్యములతోను నేరుగా మాట్లాడు మరియు వదిలి పొమ్మని ఆజ్ఞాపించు తరువాత నేరుగా శరీరముతో లేక శరీర భాగములతో మాట్లాడి వాటిని స్వస్థపడమని ఆజ్ఞాపించు. వీలైతే వ్యక్తిని నీ చేతితోముట్టు. ఉదాహరణకు ఎవరినైనను నీచేతిలోనికి తీసుకొనిన తరువాత ధైర్యముగా చెప్పు, "రోగమా మరియు ఈ వ్యక్తిని భాదపెట్టుచున్న ఏదైనను యేసు నామంలో వదలిపొమ్మని నేను ఆజ్ఞాపిస్తున్నాను! శరీరమా దేవుని యొక్క స్వస్థత శక్తిని పొందుకొని ఇప్పుడే స్వస్థత నొందు. తరువాత వారితో చెప్పు" నీ విప్పుడు విడుదల నొంది యున్నావు, యేసుక్రీస్తు నీకు స్వస్థనిచ్చియున్నాడు. ఆయనకు స్తుతులు చెల్లించు పూర్తిగా కోలుకొనుటకు వేచియుండు లేక



ఎదురుచూడు అప్పుడు ఇంతకు ముందువారు చేయలేని దానిని కొంత చేయమనిచెప్పు, లేచి నిలబడి మరియు నడువు అని.

తరుచుగా తక్షణ మార్పును నీవు చూస్తావు, కొన్నిసార్లు స్వస్థత ఒక పద్ధతి ప్రకారముగా కొద్దికాలము పట్టవచ్చు ఎందుకనగా నీవు అభ్యసించిన యేసు క్రీస్తు యొక్క అధికారమును, దైయ్యములు రోగములు వదలి వెళ్ళుటకు అవకాశము కలిగి యుండవు.

**కార్యములను నీవు తీసుకోవాలి**

ఇప్పుడు మేము సత్యము వైపు చూసాము అని నీవు తెలుసుకొవాలి. మేము నీ కార్యముల వైపు చూస్తామని నీవు తీసుకోవాలి.

దేవుని వాక్యమందున్న సత్యము నిన్ను స్వతంత్రునిగా చేయును కాని అది కార్యమును కలిగియుండాలి. సత్యమును వినడం వలన నిన్ను స్వతంత్రునిగా చేయదు.

ఇక్కడ మూడు కార్యతరగతులు నీవు తెలుసుకొన అవసరం ఉన్నది మరియు దేవుని యొక్క సత్యమును సమ్మతించి మారాలి.

1. నీవు ఆలోచించుచున్నది మార్చుచేయి
2. నీవు చెప్పుచున్నది మార్చుచేయి.
3. నీవు చేయుచున్నది మార్చుచేయి.

**యెహోషువ 1:8**

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు దానిలో వ్రాయబడిన అన్నింటిప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దానిని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లచేసుకొని చక్కగా ప్రవర్తించెదవు.

దేవుని పనిని సాధించుటకు యెహోషువకు సలహాలు పైన ఉదహ రించిన మూడు విషయాలు కలుపుకొని ఈ మూడు ప్రధానమైన నిబంధనలు

యెహోషువా పట్ల చేసినట్లు విజయాన్ని అభివృద్ధిని నీజీవితంలోనికి తెచ్చును.

1. వాక్యమును మాట్లాడు
2. వాక్యమును గురించి ఆలోచించు
3. వాక్యమును చెయ్యి.

## నీవు ఆలోచించేది మార్చు

నీ ఆలోచనలు పునాదులుగా ఉన్నవి, నీజీవితం దానిమీద కట్టబడెను. అందువలన మంచి జీవితమును నీవు కోరుకుంటే నీ ఆలోచనను మార్చుకో.

**రోమా 12:2ఎ**

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుడి.

నీవు పనిచేసే విధానమును మార్చుటకు మొదటగా నీవు ఆలోచించే విదానమును మార్చుకోవాలి. ఎందుకనగా నీవుచేసేది మరియు చెప్పేదాని ఫలితంగా నీఆలోచనలు నిశ్చయిస్తాయి. నీవు మాట్లాడి మరియు కార్యము చేయు వ్యక్తిగా ఉండు.

**సామెతలు 4:23**

నీహృదయములో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీహృదయమును భద్రముగా కాపాడుకొనుము.

మొదటిగా నీవు నమ్మేదానిలో మార్పులేకుండా ఉంటే నీకార్యములు లేక నీమాటల్లో మార్పును ప్రయత్నించుట ఉపయోగము లేనిదైయుంది. నీవు ఎలా మాట్లాడుతున్నావో మరియు ఎలా కార్యం చేస్తున్నావో నిశ్చయించుకొనుటకు నిన్ను నీవు ఎలా చూచుకొంటావు.

బైబిలు వర్తమానం నీయొక్క పరిస్థితులను మరియు నిన్ను నీవు



ఎలా చూచుకోవాలో మార్చాలి. అది ఒక నిజమైన చిత్రాన్ని ఇవ్వగలగాలి, నిజమైన చిత్రం – నీమనస్సులో ఒక ప్రత్యేకమైన చిత్రాన్ని నీవు చూసినప్పుడు ఆ ప్రకారముగా నీమాటలు, కార్యములు మార్పు చెందాలి.

ఎవరైన గొప్ప ధనవంతుడైన తండ్రితో తాత్కాలిక లేమి పరిస్థితిలో ఉండవచ్చు కాని వారి యొక్క ఆలోచన, మాటలు మరియు పనులు, నిరీక్షణ మరియు సహాయంలేని వానికంటే వ్యత్యాసంగా ఉంటాయి. నీపరిస్థితి ఇప్పుడు పేదగా ఉన్నప్పటికి కూడా నిన్ను ప్రేమించే గొప్పదనవంతుడైన తండ్రిని కలిగి యున్నావు కాబట్టి ఆయన నీకు సహాయము మరియు ఆహార వస్తువులు పంపిస్తాడు.

నీవు ఆలోచించే విధానమును మార్చుకొనుటకు, నీవు క్రొత్తది, వ్యత్యాసముకలది లేక ఏదైన కలుపబడిన విషయం నీకవసరం ఏది, ఏమిటి అనేవి ఇక్కడ వ్రాయబడ్డాయి. నమ్మకము అనగా ఆలోచనను సత్యముగా అంగీకరించుట యైయున్నది. నీ నమ్మకాన్ని నీవు ఎంచుకొంటున్నావు తరువాత నీయొక్క నమ్మకములు నీ కార్యములను నిశ్చయిస్తాయి. నీవెల్లప్పుడు నీవు నమ్మేదాని మీద పనిచేయాలి.

అందువలన ప్రవర్తనను శాశ్వతంగా మార్చుటకు నమ్మకములు తప్పక మారాలి. నీ కొరకు ఏదో లాభము కలగాలనే ఆలోచన నీవు కలిగియున్నంత కాలము నీవు దానిని చేస్తూ ఉంటావు. నీకొరకు ఏదైన మేలుకరంగా లేదు అని నీవు తెలుసుకున్నప్పుడు నీవు దానిని ఆపివేస్తావు.

నీవు దీనితో వాదించవచ్చు కొన్నిసార్లు నీవు ఆలోచిస్తూ నీకు తెలిపిన విషయాలు చేస్తున్నవి నీకొరకు మంచిది కాదు కాని నీవు వాటిని మాత్రమే చేస్తూ వాటిని చేయడంద్వారా నీవు కొంత లాభమును పొందుతున్నావని ఆలోచించినట్లేతే సాధారణంగా అది పొందుకొనుటకు స్వల్పకాలము మేలు మార్పులో దీర్ఘ కాలము కీడు.

ప్రజలెందుకు చేస్తున్నారు వారేమి చేస్తున్నారు? వారు నమ్మేదానినిబట్టి చాలామంది ప్రజలు ఆసమయానికి వారియొక్క ఏగొప్ప ఇష్టమును కలిగియున్నారో మరియు నమ్ముచున్నారో ఎల్లప్పుడూ చేయుచున్నారు.

నీ నమ్మకములు మారినపుడు నీమాటలు, నీపనులు కూడా మార్పుచెందుతాయి. నీ కార్యములు మార్పు కొనుటకు ప్రయత్నించు మొదటి మార్పులో ఓడిపోకుండా ఎందుకంటే నీనమ్మకాలు నీపనుల మీదప్రభుత్వం చేస్తున్నాయి. నీజీవితంలో విజయవంతం కావడానికి మొదటి కారణం ఏమనగా నీవు నమ్మగలగినదే నీవునమ్ముచున్న సత్యము మాత్రమే నిన్ను స్వతంత్రునిగా చేయును (యోహాను 8:31 నమ్మువానికి సమస్తములు సాధ్యమైయున్నవి (యోహాను 9:23) కాని నమ్మనివానికి అన్నియు అసాధ్య ములే.

నీవు ఆలోచించేది ఏమనగా నీ దృష్టి మరియు నీ సమయమును గడపడానికి నీవు ఎంచుకొన్నదానివలనే నిశ్చయించబడతావు. అందువల్ల ఇక్కడ వ్రాయబడి యున్నదానిని తిరిగి మరల తిరిగి నీవు చదవాలి. దేవుని యొక్క సత్యమును గురించి ఆలోచించుటకును అది నిన్ను స్వతంత్రునిగా చేయునని నీమనస్సును బలవంతముచేయాలి. ఊరకే కూర్చుండి నీపరిస్థితులగురించి ఆలోచించితే అదినీకు మేలుకాదు.

**2 కొరింథీ 4:18**

క్షణమాత్రముండు మాచులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువుగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది. ఏలననగా దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు.

నీవు నిలిచియండటానికి నీవు ఎంచుకొన్న నీఆలోచనలకు నీవు భాద్యుడవైయున్నావు. ఏదైన పిచ్చిఆలోచన నీమనస్సునుదాటి ఒకసారి అపవాదినుండి వస్తే, నీవు దానిని అంగీకరించాలా అని ఆలోచించి వాటిని నీ స్వంతం చేసుకొనుటకు అంగీకరించాలి.



**2 కొరింథీ 10:5**

మేము వితర్కములను దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడినట్లు చెరపట్టి.

నీ ఆలోచనలను నీవు అదుపుచేయకపోతే నీ వ్యతిరేక ఆలోచనలే జయించినావని అపవాది చూస్తాడు. అనుకూలముగా నివసించుటకు మరియు దేవుని సత్యమందు నమ్మకముంచుటకు ఈ లోక పద్దతిలో ప్రవాహమునకు ఎదురీదవలసియున్నది.

నీవు సమ్మతించు ఆలోచనలు మరియు నీఆలోచనను ఆదుపు చేయడానికి అనుమతిస్తే జయము పొందుతుంది. ఇది విశ్వాస పోరాటమై యున్నది. ఆ పోరాటము సరియైన విషయాలను నమ్ముటకు మరియు అబద్ధములను తృణీకరించుటకొను.

అయితే నీవు మంచి విశ్వాస పోరాటమును పోరాడాలి. (1తిమో6:12) అదృశ్యమైన దేవునియొక్క నిజతత్వము మీద నీదృష్టి ఉంచాలి. నీవు చూస్తున్న ప్రస్తుత పరిస్దితులకు బదులుగా దేవుడు పనిచేస్తున్నాడు పరిస్దితులు మార్పు కావాలి.

అభివృద్దిలో నీవు జీవించడానికి యేసు వెలచెల్లించాడు. కాని అవకాశము నిద్రైయున్నది. అతని అబద్దాలను నమ్ముటద్వారా నీనుండి దానిని దొంగిలించుటకు నీవు అపవాదిని అనుమతించినట్లేతే, అభివృద్ది నీవు కలిగయుండవు. నీవు అన్నియు సమృద్దిగా కలిగియుండటానికి, దేవుడు నిన్ను కోరకుంటున్నాడు. కాని అవకాశము నీకే వదిలిపెట్టాడు.

**యోహాను 14:27**

శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే మీ కనుగ్రహించు చున్నాను. లోకమిచ్చునట్లుగా నేను మీకు అనుగ్రహించుట లేదు మీ హృదయములను కలవర పడనియ్యకుడి వెరవనియ్యకుడి.

చింత మరియు భయము మరియు అనుమానముతో నింపబడుటకు నీఆలోచనను అనుమతించవద్దు అలాంటి ఆలోచనలను గర్ధించండి. అవి మీశత్రువునుండి వచ్చినది. బైబిలు వర్తమానులుతో సరియైన వరుసలో ఆలోచించు.

ఈ లోకంలో గొప్పదనంతులైన తండ్రుల పిల్లలు వారికి కావలసిన వాటిగురించి చింతించురు. వారి తండ్రి వారిని జాగ్రత్తగా చూచుకొని వారికి అవసరమైనవన్ని ఇస్తారని వారికి తెలుసు మనము కూడా నమ్మదగిన వాడును ప్రేమతో మనకన్నియు సమకూర్చుకున్న పరలోక తండ్రి యందు నమ్మిక యుంచాలి.

నీ కొరకు సమకూర్చుడానికి దేవుని యొద్ద అనేక మార్గాలున్నాయి. దేవునిని పరిమితం చేయవద్దు. నిన్ను దీవించే ప్రజలయెడల ఆయన నీకు ఇష్టతనిచూచున్నాడు. లేక దేవుడు గొప్పగా ఒక అద్భుతము ద్వారా నీకు కావలసినవి దయచేయును.

2 లక్షల మంది ఇశ్రాయేలు ప్రజలను దేవుడు అరణ్యంలో అద్భుతంగా 40సంత్సరములు పోషించెను (నిర్గ16:35) కనుక నీ సంగతి దేవునికేమి కష్టంకాదు నీకు సహాయంచేయడానికి ఆయనకు అనేక మార్గములు తెలుసు.

బైబిలు చెపుతుంది కనిపించని విషయాలు పట్ల విశ్వాసమే సాక్ష్యమని కనుక ఆయన సిద్దపరచినవన్ని నేను కలిగి యున్నాని చెప్పుటకు అవి మన చేతుల్లోకి వచ్చేంతవరకు వేచిచూడనవసరములేదు. దేవుని వాక్యము మనకవసరమున్న వాన్నిటికి ఆదారము – ఎందుకనగా దేవుడు అబద్దమాడడు.

తండ్రియైన దేవుడు నీ తండ్రి అని నీవు ఒక్కసారి సమ్మతిస్తే, ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు ఆయన సంపన్నుడు అప్పుడు నీ జీవితం ప్రత్యేకమైన విధానంలో ఉంటుంది.

యేసయ్య నీకొరకు చేసిన దానిని నీవు గ్రహించాలి. అది ఎలా నీ జీవిత పరిస్థితులను మరియు స్థితిగతులను మార్చిందో క్రీస్తుయేసు నందు



నీవు ధనవంతుడవు.

దేవుడు ధనమును సంపాదించుకొనుటకు గొప్ప సామర్థ్యమును ఇచ్చుచున్నాడు (ద్వితి 8:18) కనుక దేవుని నుండి పొందుటకు వేచియుండా అదినిన్ను అభివృద్దిలోనికి నడిపిస్తుంది. తిన్నగా ఆలోచించడం దేవునియొక్క నడిపింపును మరియు ఆయన దీవెనలను ఎదరుచూస్తుంది. ప్రతీరోజు మంచి జరగాలని ఎదురు చూడాలి.

**ఫిలిప్పీ 4:8**

మెట్టుకు సహోదరులారా యే యోగ్యతయైనను, మెప్పైనను ఉండిన యెడల ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో ఏవి న్యాయమైనవో ఏవి పవిత్రమైనవో ఏవి రమ్యమైనవో ఏవి ఖ్యాతిగలవో వాటిమీద ధ్యానముంచు కొనండి.

## నీవు చెప్పుచున్న దానిని మార్చు

ఒక గొప్ప సత్యము బైబిలు నుండి బోధించబడింది. చాలామంది మనం మాట్లాడుచున్న మాటలు అత్యంత ప్రాముఖ్యమై యున్నవి ఇంకనూ అర్ధంచేసుకోలేక పోవుచున్నారు.

**సామెతలు 18:21**

జీవమరణములు నాలుకవశము, దానియందు ప్రీతిపడువారు దానిఫలము తిందురు.

విశ్వాసమును గూర్చిన బోదనలో మార్కు 11:23లో యేసు చెప్పెను. మనము చెప్పు దానిని పొందుచున్నాము, మన హృదయమునందు అనుమానము లేకపోయినట్లైతే.

నీయొక్క మాటలు నీ జీవిత నడిపంపును నిశ్చయిస్తాయి కనుక నీవెప్పుడు దేవునియొక్క సత్యాన్ని అంగీకరించని మాటమాట్లాడవద్దు ఎవరితోను, నీభర్తతోను లేక భార్యతోను. దేవునికి ప్రార్ధించుటలోకూడా.

ప్రత్యేకంగా ఎన్నడు నీజీవితం గురించి మరియు ఆర్థిక పరిస్థితుల గురించి వ్యతిరేకంగా మాట్లాడవద్దు.

అపనమ్మకము లేక అనుమానమును తృణీకరించు నీవు అబద్ధ మాడకుడదు, కాని వ్యతిరేకముగా మాట్లాడుట కు బదులుగా నీవు తరుచుగా మౌనముగాఉండు లేక ఎవరొకరితో నీవు చెప్పాలి నా పరిస్థితి గురించి దేవుని వాక్యము ఈవిధంగా చెప్పతుంది మరియు దేవునియందు నమ్మక ముంచుచున్నాను. అయన వాక్యమును కలిగియుండుటకు.

ఇతరులు నీకొరకు ప్రార్ధించాలని నీవుకోరితే ఈవిధంగా చెప్పు "దయచేసి నాయొక్క ద్రవ్యము గురించి ప్రార్ధించండి"

ఈవిధంగా వ్యతిరేక విషయాలు ఎప్పుడూ చెప్పోద్దు "నాకేమియు లేదు లేకనేను పేదవాడ్ని" ప్రార్ధనలో వేడుకొన్నప్పుడుకూడా.

నీ పరిస్థితులగురించి మరియు నీగురించి దేవుని వాక్యలు ఏమి చెప్పుతుందో ధైర్యంగా చెప్పేదానికి బదులుగా విషయాలను ఈవిదంగా చెప్పు "దేవుడే నాకు మూలాదారము ఆయనే నాకన్నియు సమకూరుస్తాడు" "నా కొరకు దేవ కార్యభివృద్ధి చేస్తున్నాడు" "నాకవసరత కలిగినవన్ని దేవుడు తీరుస్తున్నాడు"

ప్రార్ధించడానికి ఇదికూడా సరియైన మార్గమై ఉంది. ప్రార్ధనలోనికి దేవుని వాక్యమును తెచ్చుట, అది ఆయన యొక్క జవాబు అయి ఉంది. ప్రార్ధన యందు దేవునికి నీకేమి అవసరమై ఉందో దానిని దేవునికి చెప్పనవసరములేదు, ఎందుకనగా ఆయనకుముందే తెలుసు దేవునితోచెప్పు ఏ వాక్యమును ఆదారముగా చేసుకొని నీయొక్క అవసరత ఉందో మరియు నీవు ఏదినమ్ముచున్నావో నీవు ప్రార్ధించిన వెంటనే జవాబుకొరకు దేవునికి కృతజ్ఞత తెలుపుట ప్రారంభించు దేవుని వాక్యమునందు వ్రాయబడిన మరి ఎక్కువ ఆదారాలకొరకు వేసిచూడవద్దు.



నీవు బైబిలు నుండి వర్తమానాన్ని కూడా తీసుకోవాలి దానిని నీ వ్యక్తిగతంగా చేసుకోవాలి ఇక్కడ ఒక ఉదాహరణ ఇవ్వబడింది.

**2కొరింథీ 9:8**

8 మరి అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యమును చేయుటకు దేవుడు మీయెడాల సమస్తవిదములైన కృపను విస్తరింపచేయగలరు.

వ్యక్తిగతంగా ఈ వచనం చెపుతుంది దేవుడు నా అవసరత లన్నింటికి సర్వసమృద్ధిగా ఇచ్చున్నాడు నాకవసంమైనవన్ని నెనెల్లప్పుడు కలిగియుంటాను. ఇతరులతో పంచుకోవడానికి సమృద్ధిగా మిగులుతుంది.

ఈవిధంగా నీవు మాట్లాడినప్పుడు నీవు దేవుని వాక్యమును సమ్మతించు చున్నావు. దేవుడు నీకొరకు ఏమిచెప్పుచున్నాడో దానిని నీవు చెప్పుచున్నావు. నీ మాటలు నీయొక్క నిర్ణయాలను ప్రకటించును, అవిదేవునికి అపవాదికి మరియు ప్రతి ఒక్కరికని నీఇష్టాన్ని చెప్పెను. అలా ఎల్లప్పుడు నీ ఇష్టాన్ని మాత్రమే మాట్లాడు – నీవు తలసిన ప్రకారము అవి జరుగును.

ఎందుకనగా నీవు యేసుక్రీస్తుతో ఏకము చేయబడ్డావు నీవు ప్రతి చెడ్డకార్యముమీద అదికారము కలిగియున్నావు. నీవు మాట్లాడుచున్న మాటలద్వారా నీ అదికారబావమును ప్రకటించుచున్నావు అందువల్ల నీజీవితంలోకెప్పుడు అపవాది ప్రవేశించే మాటలనెప్పుడు మాట్లాడకు దేవుని వాక్యమునకు సమ్మతించి మాత్రమే మాట్లాడు.

నీ నోటి యందున్న దేవుని వాక్యము నీ ఆత్మీయ ఆయుధమై ఉన్నది (ఎపెసి 6:17) నీవు దానిని ఉపయోగించుటకు నిర్లక్ష్యంచేస్తే యేసు నీ కొరకు సిద్దపరిచిన ఆశీర్వాదలు విజయపదములో నడచుటకు బదులుగా నీవు ఒడించబడతావు.

## నీవు చేయునది మార్చు

నీ జీవితంలో మార్పు కావలసినట్లేతే నీవు చేయుచున్నది మార్చు. ప్రాముఖ్యంగా నీవు చేయవలసిన విషయం బైబిలు సత్యమైనదని నీవు పనిచేయుట ప్రారంబించాలి.

కృతజ్ఞతగా ఉండుట ప్రారంబించు ప్రతిమంచి విషయంనికి దేవునికి వందనములు. నీవు చేయగలిగే ప్రతిదానికొరకు కృతజ్ఞత కలిగియుండు ఏలగైనా నీకొరకు సహయం చేస్తున్నవారి యెడల దేవునికి కృతజ్ఞత కలిగి యుండు.

నీవు పేదవాడివిగాను లేక సహయము లేనివానిగాను నటించవద్దు ఆయన ప్రేమించే దేవుని బిడ్డగా నీవు ప్రపర్తించాలి. నీకు అవసరమైన వన్నియు దేవుడు సిద్దపరచడాని నీవు ప్రవర్తించాలి. ప్రజలదయను దేవుడు నీకిచ్చుచున్నాడని ప్రవర్తించాలి. దేవుడు నీకు మంచి ఆలోచనలను మరియు మంచి నడిపింపును ఇస్తున్నాడని నడుచుకోవాలి హానికలుగకుండా నిన్ను కాపాడుటకు దేవుడు తన బలమైన దూతలను నీకు అంగరక్షకులుగా ఇచ్చున్నాడని ప్రవర్తించాలి.

నిశ్చేష్టత (నిశబ్దత) విచారమునకు కారణమవుతుంది, ప్రతిరోజు ఆయన మంచితనమును, దేవునియందు సంతోషించు నీభవిష్యత్తు వికాసవంతమై యుంది. దేవుని మంచితనమును గూర్చి ఆనందించుటకును దేవునికి కృతజ్ఞాతలు చెప్పుటకు మొదలుపెట్టడానికి దేవుడు సిద్దపరిచినవన్ని చూసేంత వరకు వేచియుండవద్దు.

**యూరికేచింతించుట:** దేవున మీదనుండి నీమనస్సు తొలగించి నిన్ను దోచుకొవడానికి చింత అపవాది యొక్క ప్రయత్నమై ఉంది. ఇప్పుడు భయపడుటకు నీకెలాంటి కారణములేదు ఎందుకనగా నిన్నుప్రేమించే సర్వోన్నతుడైన దేవుడు నీకు తండ్రియై ఉన్నాడు.



ఇతరులను విమర్శించవద్దు ప్రజలకు తీర్పుతీర్చుట లేక గద్దించుట నీపనికాదు దేవుని బిడ్డగా నీవు ప్రజలను కృంగజేయవద్దు కాని వారిని ఆశీర్వదించి వారని లేవనెత్తు.

క్షమించలేకపోవుట నీలోపల విషంవలెపనిచేస్తుంది. అందువలన నీయెడల తప్పుచేసిన ఇతరులను క్షమించు దేవుడు నిన్ను ఉచితంగా క్షమిస్తాడు అలాగే ఇతరులను నీవుకూడా క్షమించాలని చెప్పుచున్నాడు ఆయన నిన్ను క్షమించునట్టుగా (కొలస్సి 3:13)

మనుష్యులతో అబద్దమాడవద్దు. నిజాయితీ గల వ్యక్తిగా ఉండు, నీ మాట మీద నిలబడు.

నీ అవసరతలు తీర్చుకోవడానికి చట్టవ్యతిరేక కార్యములు చేయవద్దు. నీవు చట్టాన్ని ఉల్లంగించకుండానే దేవుడు నీకొరకు ప్రతి అవసరమును తీర్చుతాడు.

పేకాటవలన శోదించ బడవద్దు, అది కొంత తప్పుడు నిరీక్షణ నిచ్చును.

అప్పులలోనికి వెళ్ళవద్దు, దీనికిబదులు దేవుని వైపు ఆయన సిద్దపాటు కొరకు ఎదురుచూడు.

ఎన్నడూ దొంగిలించకు. ప్రతీ వ్యాపారంలోను ఇతరులకు నీవు స్పష్టమైన విలువలను ఇచ్చువాడుగా ఉండు. ఇతరుల నుండి తీసుకొనడానికి బదులుగా, ఇచ్చువాడివిగా ఉండు.

నీయొక్క ధనవంతుడైన తండ్రియైనదేవుడు నీకు మూలమైయున్నాడు. అందువల్ల ఇప్పుడే ఇవ్వడం ప్రారంబించు. ఇచ్చుట ద్వారా ప్రేమ తెలియ జేయబడుతుంది మరియు దేవుడు ప్రేమయైయున్నాడు.

ఇప్పుడు నీవు దేవుని బిడ్డవు మరియు ప్రతినిదిగా యున్నావు. ఆయన నీద్వారా ఇతరులకిచ్చుటకు ఇష్టపడుచున్నాడు. నీవు చేయగల విధానము లన్నిటిలోని ఇవ్వడం ప్రారంబించు. సమయము, ప్రార్ధన, మర్యాద, సహాయము, ధనము, ఆహారము.

నీవెల్లప్పుడు ఇచ్చేది, ప్రార్ధన లేక ప్రోత్సాహించే మాట కూడా అయి ఉన్నది.

అతి ప్రాముఖ్యముగా, నీ లోపల దేవుని కలిగియుండు, ఆయన నామంలో ఇతరులకు జీవమును మరియు ఆశీర్వాదములను ఇచ్చునట్లుగా. అలా ప్రతీ మార్గంలో ఆశీర్వదించబడుటకు ప్రజలకోసం ప్రార్ధించుట ప్రారంబించు.

ఎప్పుడైతే నీవు అవసరత కలిగియున్నావో, నీయొక్క కొదువ గురించి మాట్లాడకు పరిస్థితి ఎంత కష్టమో అని కూడా మాట్లాడకు. ఇతరులతో నీ అవసరముల గురించి మాట్లడకు, దానికి బదులుగా నీవెప్పుడైతే అవసరత కలిగియున్నావో, నీ ఆత్మీయ పరిధిలో హక్కును శాసించు. అది దేవుని నుండి శాసించడం కాదు. దానిని దొంగిలించిన అపవాది యొద్దనుండి నీవు తీసుకొంటున్నావు.

**ఉదాహరణకు:** నీ అప్పు తీర్చడానికి కొంత ధనము నీకు అవసర మున్నట్లైతే ఈ విధంగా నీవు చెప్పు: యేసు నామంలో ఇంత ధనమును నేనడుగుచున్నాను, ఇప్పుడు అది నాదైయింది. దీనిని నేను కలిగి యుండుటకు యేసుయ్య తన ప్రశస్తమైన రక్తాన్ని నాకొరకు చెల్లించాడు. దీనిని నాకు దయచేస్తున్నందుకు ప్రభువా నీకు వందనాలు. నీ  దూతలు నా యొద్దకు తెస్తున్నందుకు నీకు వందనాలు, అపవాది నాధనాన్నిపోగొట్టుటకు చూస్తున్నాడు! ధనమా నీవు నాకు చెందిన దానవు ఇప్పుడు నాయొద్దకు రా.

**వేరొక ఉదాహరణ:** నీ కుటుంబము రేపటి దినానికి ఆహారం అవసరత కలిగియుంటే ఈ విధంగా చెప్పు :- యేసు నామంలో నా కుటుంబము కొరకు రేపటికి మంచి ఆహారము నిమ్మని అడుగుచున్నాను. ఇప్పుడది నాదైయున్నది! ఇది నేను కలిగియుండుటకు యేసయ్య తనయొక్క ప్రశస్తమైన రక్తాన్ని నాకొరకు చెల్లించాడు. ప్రభువా నీదేవదూతలు వాటిని తెస్తున్నందుకు



నీకు వందనములు! అపవాది నా ఆహారమును దొంగిలించుటకు తిరుగు తున్నాడు! ఆహారమా! నీవునాకు చెందిన దానవు కనుక ఇప్పుడు నా యొద్దకు రమ్ము.

తరువాత ప్రతి ఒక్కరితో నీవు చెప్పగలవు(నిన్ను కలుపుకొని) అది కలిగియుండుటకు యేసు నా కొరకు వెలచెలించాడు. దేవుడు నా కొరకు ఆహారవస్తువులను సిద్ధపరిచాడు అది నా కొరకు ఇప్పుడు దాని మార్గంలో ఉంది. ధనములేక ఆహారము.

పిరికివానివలె ఉండవద్దు! ధైర్యముగా ఉండు! పైకి మాట్లాడు! దేవుడు నీపక్షమునున్నాడు. దేవుడు నీకు సహాయం చేస్తాడు.

దేవుడు వాగ్దానము చేసిన దానిని తెలుసుకో, తరువాత విశ్వాసంలో ఆయన వాగ్దానం మీద నిలచియుండు. విశ్వాసంలో ఆయన వాక్యముమీద ఒక అడుగు నీవు వేసినపుడు దేవుడెల్లప్పుడూ నిన్ను కలుచుకుంటాడు.

దేవుని బిడ్డగా యేసుక్రీస్తుతో కలసియుంటే, నీకేది అవసరమైన యెడల, నీవు సృష్టిలో ఉన్నత అదికారము కలిగిన యేసునామములో నీవు అడగాలి.

చనిపోయినటువంటి నీ బంధువుని ఆస్తిలో నీకు వారసత్వ ముండి నట్లైతే, అది ఇప్పుడు నీదైయున్నదని చట్టబద్దమైన ప్రకటన నీవు పొందు కొనిన తరువాత నీకెప్పుడు కావలితే అప్పుడు కోరవచ్చు.

ఒకవేళ నీవు దీనిని పొందటానికి వెళ్ళినప్పుడు వేరే ఇతరులు నీ ఆస్దిని అనుభవిస్తున్నట్టుగా నీవు చూస్తే నీవు ఏమిచేస్తావు? నాపట్ల కార్యములు ఎందుకు జరుగుటలేదు అని నీవు చెప్పుదువా? నేను ఆలోచించాను నాకు దూరమైన బంధువు నేను ఆ ఆస్దిని కలిగియుండుటకు అతడిష్టపడెను కాని నేను గ్రహించాను అతడిష్టపడలేదని. ఒకవేళ అతడు తన మనస్సును మార్చుకొని యుండవచ్చు.

కాదు! నీవు అలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడవద్దు! అలాగైతే ఎందుకు ఏమిటి బైబిలు చెప్పుతుంది మనప్రభువైన యేసు మనకిచ్చింది?

నీ వారసత్వములోనుండి ఎవరైన చట్టవిరుద్ధముగా పొందుకొంటే, అనుమానము లేకుండా వారిమీద నేరం మోపి పట్టుదలతో దానిని వారునికిచ్చునట్లు చేస్తావు. మనము కూడా సాతాను (అపవాది) పట్ల అదే చేయాలి – వాడు దొంగయై ఉన్నాడు.

**సంఖ్యా. 33:51,53**

51 నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము.

53 ఆదేశమును స్వాదీనపరచుకొని దానిలో నివసింపవలెను ఏలయనగా దానిస్వాధీన పరచుకొనునట్లు ఆదేశమును మీకిచ్చితిని.

ఇశ్రాయేలు పిల్లలుగా రాక్షసులను జయించి వారి భూమిని స్వాధీనపరుచుకొన్నారు – ముందుగానే దేవుడు దానిని మనకిచ్చియున్నానని చెప్పినప్పటికిని – అలా మనము కూడా యేసుక్రీస్తునందు మనయొక్క స్వాస్థ్యమును స్వాధీనపరచుకోవాలి. వేరొక మార్గంలో చెప్పాలంటే దేవుని వాగ్దానమును విశ్వాసము ద్వారా మనము పొందుకోవాలి.

**హెబ్రీ 6:12**

12 మీరు మందులు కాక, విశ్వాసము చేతను, ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించు కొనువారిని పోలి నడుచుకొనునట్లుగా.

మనము మనయొక్క స్వాస్థ్యమును పొందుకోవాలి. ఇప్పుడు దానిని స్వాదీనపరచుకొన్నవారిని చంపుట ద్వారా కాదు. లేక వారినుండి దొంగిలించుటవలనకాదు, కాని యేసు యొక్క శుభవార్తను వారికిచ్చుట ద్వారా మరియు వారిని ఆశీర్వదించుట ద్వారా ప్రేమయందు మనము నడుస్తున్నాము. ఇచ్చుట ద్వారా వారు ప్రేమకు బదులిస్తున్నారు.



మనయొక్క విశ్వాసము ప్రేమ ద్వారా సంమృద్ధిని ఉత్పత్తి చేస్తుంది. ఉదా:– మనము రోగగ్రస్తులను బాగుచేస్తున్నాము, అందువల్ల కుటుంబాలు ఎంతో ఎక్కువ సొమ్మును ఆదాచేసుకొంటున్నారు. ఇంకొక ఉదాహరణ: మనము ఇతరులను ఆశీర్వాదిస్తున్నాము, వారికి సేవచేయుట ద్వారా మరియు మంచి విలువైన వస్తువులను వారికిచ్చుట వలనను ఇతరులకు సహాయం చేయుట ద్వారా మనము ఆశీర్వదించబడుచున్నాము.

ప్రార్దన అనగా దేవునితో మాట్లాడుట. నీవు ప్రతీ విషయం గురించి దేవునితో మాట్లాడాలి. ఆయన ప్రతీ అంశమునందు ప్రవీణుడు. ఆయన నీ జీవితంలో ప్రతీ చోట సహాయం చేయుటకు ఆసక్తి కలిగియున్నాడు. నీకు సంబందించింది ఏదైన అది ఆయనకు కూడా సంబందించిందే.

ప్రార్దన దేవునిని సహాయం అడుగుటలో పరిమితంగా ఉండకూడదు. ప్రతి విదమైన పరిస్థితిని బట్టి దేవునితో మాట్లాడు మరియు దేవుని మీద మనస్సుంచు. ఆయన మీద నీవు ఆనుకొన్నప్పుడు ఆయన నీ హృదయంలో ఉంచిన ఆలోచనలను, ఉద్దేశాలను జాగ్రత్తగా విను. మరియు ఆయనకు కృతజ్ఞత తెలుపుట గుర్తుంచుకో.

ఏదైనా నిర్ణయం తీసుకొనుటగాని లేకపని ప్రారంబించుటగాని మొదటగా దానిగురించి దేవునితో మాట్లాడకుండా పనిచేయకు. ఆయన నడిపింపును పొందుకో. అది నిన్ను ఎక్కువ పొరపాట్లు చేయకుండా కాపాడును.

**యాకోబు 5:13**

మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా, అతడు ప్రార్దన చేయవలెను.

ఇంకొకమాటలో దేవునితో ఎక్కువ విషయాలు మాట్లాడుట, ప్రతీరోజు బాషలతో ప్రార్దించుట నీవు మాట్లాడగలనంత సేపు. ప్రతీ సమయము నీవుచేయి. నీవు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి నీవు సంపూర్ణంగా ప్రార్దించుచున్నావు.

**మత్త 6:11**

[11] మా అనుదిన ఆహారము మాకు దయచేయుము.

జవాబు ఇవ్వని ప్రార్ధన చేయమని యేసు నీకు చెప్పియుండలేదు. కనుక నీ అనుదిన ఆహారం కొరకు నీవడిగినప్పుడు అది నీ కొరకు సిద్ధపరచ బడెనని నీకు తెలుసు.

మత్తయి 6:10లో ప్రార్ధించుమని యేసు కూడా మనకు చెప్పాడు. "పరలోకమునందు నెరవేరునట్లు భూమి మీదను నెరవేరునుగాక" పరలోకము సంమృద్ధిని కలిగిన స్థలమై యున్నది ప్రతి ఒక్కరు భూమి మీద సంమృద్ధిని కలిగియుండుట దేవుని చిత్తము కాకపోయినట్లైతే యేసయ్య మనలను ఈ ప్రార్ధన చేయమని చెప్పియుండేవాడు కాదు.

యేసు నీకు జ్ఞానమై యున్నాడు (1 కొరింథీ 1:30)

నీవు చేయవలసిన మంచిపని ఆయన నడిపింపును వెంబడించునదై ఉంది. నీయందును, మరియు నీ ద్వారాను ఆయన జీవించడానికి నీవు ఆహ్వానిస్తే, ఆయన జ్ఞానము నీవు అభివృద్ధి చెందుటకును మరియు పెరుగుటకును కారణమగును.

ఎప్పుడూ అడుగుటకు ఒక మంచి ప్రశ్న ఏమనగా. యేసు నాయొక్క పరిస్థితిలో ఉండి యుండినట్లైతే ఆయన ఏమి చేసియుండును?

మొట్టమొదటిగా యేసు దేవునితో మాట్లాడియుండే వారు మొదటగా పరలోకమునుండి నడిపింపును పొందకుండా ఆయన కార్యకలాపాల్లో నిమగ్నమై యుండేవాడు కాదు.

**అపొ.కా. 10:38**

అదేమనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను, శక్తితోను అభిషేకించెనను నదియె దేవుడాయనకు తోడైయుండెను గనుక



ఆయన మేలు చేయుచు, అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.

అపొ.కా. 10:38 లో మనకు యేసు యొక్క జీవితంలోనుండి మాదిరిని చూపిస్తుంది. మొదటగా యేసు ప్రార్ధనలో సమయం గడిపాడు. మరియు పరలోకం నుండి పొందుకున్నాడా (లూకా 5:16, 6:12) తరువాత ఆయన మంచి చేయుటకు మరియు స్వస్థపరచుటకు చుట్టుప్రక్కలకు వెళ్ళాడు.

బైబిలు ప్రకారముగా, యేసు ఈ కార్యములు చేసియుండెను, ఆయన క్రీస్తు అయిన కారణము బట్టికాదు కాని దేవుడాయనతో ఉన్న కారణముగా. దేవుని వాక్యప్రకారముగా దేవుడు ఇప్పుడు నీతోకూడా ఉన్నాడు. నిజానికి దేవుని ఆత్మ నీయందు నివసించుచున్నది. మరియు ఎల్లప్పుడు నీకు సహాయం చేయుటకు ఉన్నాడు.

కాబట్టి యేసయ్య మాదిరిని అనుసరించు మొదటగా దేవునితో మాట్లాడు తరువాత దేవునికి లోబడు అది రెండు ప్రాముఖ్యమైన మార్గముల ద్వారా పనిచేయును.

1) మంచి చేయడం (ఇచ్చుట)

2) రోగులను బాగుచేయుట (ప్రజలనందరిని నిర్దోషులగాను మరియు ఆరోగ్యవంతులుగాను చేయుట)

ఇది యేసుచేసిన దానిని సంగ్రహిస్తుంది మరియు నీవు చేయుటకు దేవుని జ్ఞానము నిన్ను నడిపించుటకు ఏమైయింది అనేది సంగ్రహించబడి నది మనము ఒక్కొక్కరిగా ఉన్నాము మరియు దేవుడు మన ఒక్కొక్కరిని ప్రత్యేక విధానంలో నడిపిస్తాడు, కాని నియమాలు మాత్రంఅందరికి ఒక్కటే.

ఉదాహరణ: వస్తువులలో మంచి విలువనిచ్చే లేక ప్రజలకు మంచి సేవలనందించే వ్యాపారివై యుండవచ్చు. ఆశీర్వాదాలు తప్ప ఇవ్వడానికి ఏమిలేని ఆశ్రయుడవు కావచ్చు. అలా నీవు రోగగ్రస్తులకు మరియు

బాదింపబడుతు-న్నవారికి సేవకుడిగా మాత్రమే ఉంటూ యేసునామంతో వారికి విడుదలనిస్తున్నావు.

అలా నీవు వ్యాపారంలో ఉన్నట్లైతే నిశ్చయించుకో అనేక ఎక్కువమంది ప్రజలకు వారి అవసరాలను తీర్చుటకు మంచి ధరకు ఇచ్చుటకు ఎలా నీవు సేవచేయగలవు. ఇది కూడా ఇవ్వడమే : సేవలో ఇతరులకు సహాయం చేయుటకు నీ జీవితం ఇచ్చుట.

**సామెతలు 11:25**

[25] ఔదార్యము గలవారు పుష్టినొందుదురు నీళ్ళుపోయు వారికి నీళ్ళు పోయబడును.

నీకు లేనిదానిమీద మనస్సుంచవద్దు, నీకు కలిగియున్న దానిమీద మనస్సుంచు. దేవుడు!సమస్తమెరిగినవాడు. సమస్త జ్ఞాని, సృష్టికర్త నీతోఉన్నాడు! సలహాలు మరియు నడిపింపు ఇచ్చుటకు దేవుడు నీతో ఉన్నాడు. నీవు ఏమి చేయనవసరమై యున్నావో ఆయనకు తెలుసు మరియు ఆయన నిన్ను నడిపించును.

అందుచేత దేవునికి లోబడు, నీకు కలిగిన దాని లోనుండి ఇయ్యి. సమాదానాన్ని నీ చుట్టు ఉన్న ప్రజలకు స్వస్థత మరియు పరిశుద్దత ఇయ్యి. దేవుడు నీ హృదయమందుంచిన ఆలోచనలేమైనను అవి ప్రజలను ఆశీర్వాదించునట్లైతే, వారికి చెయ్యి.

దేవునినుండి మనకు అభివృద్ధి విత్తనం రూపంలో ఇవ్వబడును. దేవుడు పరలోకంనుండి దనాన్ని పంపించడు. కాని ఆలోచనలను పంపిస్తాడు, ఆయన యొక్క ఆలోచనలకు మనము విదేయులమైతే మరియు వాటిని కార్య రూపంలో పెడితే మనము దేవుని ఆశీర్వాదమనే గొప్ప పంటను కోస్తాము.



**గలతీ 6:9**

[9] మనము మేలు చేయుటయందు విసుకకయుందుము మనము అలయక మేలుచేసితిమే అని తగిన కాలమందు పంటకోతుము.

నీకు ఉద్యోగంగాని ఆదాయం గాని లేకపోతే ఉదయమే లేచి పనికి వెళ్ళడానికి సిద్దపడు. ఆదాయం చేసుకోవడానికి దేవుడు నీకు మార్గం ఇచ్చినందుకు కృతజ్ఞుడవైయుండు. ఆయన ఆలోచన ప్రకారంగా పనిచేయి. ప్రత్యేకంగా “చిన్న ఆలోచనలు” మరియు ఇతరులలో ఒకరికి సహాయపడుట.

చుట్టుప్రక్కల కూర్చోని ఏదోఒకటి జరిగేంత వరకు వేచియుండుటకు బదులుగా బయటకువెళ్ళి ఏదోఒకటి జరిగేటట్టు పనిచేయి. ఊరికే కూర్చొని నీకునీవే బాదపడకు. వెళ్ళి అవసరంలో ఉన్నవారిని కనుగొని ఆశీర్వదించ బడుటకు వారికొరకు ప్రార్దించు.

నీవు కొంచెం ఆహారం కలిగియుంటే,కాని అది నీకు సరిపోదు దానిమీద ప్రార్దనచెయ్యి దానిని ఆశీర్వదించు. ప్రభువా నీకు వందనాలు నా అవసరం తీర్చినందుకు మరియు సరిపడినంతకంటే ఎక్కువుగా నీవుదానిని చేసినందుకుఅప్పుడు దానిని విశ్వాసంలో విడిచిపెట్టు.

నీవుకొంత దనం కలిగియుంటే లేక ఆహారం లేక నీవు ఏదికలిగియున్న అవసరత కలిగియున్న వారికిచ్చుటకు దేవుని నడిపింపును అడుగు. ఆకలిగొన్న వారుని నీతో కలసి తినుటకు వారిని ఆహ్వానించు మరియు నీవనరులను అభివృద్ధి లేక రెట్టింపు అగుటకు దేవునియందు నమ్మకముంచు.

నీవు నివసించడానికి స్దలముండి కాని ఆహారం లేకపోతే తరువాత ఆహారానికి విశ్వాసంలో స్దలాన్ని సిద్దపరుచు ఆవిధంగా పనిచేయి దేవుడు సిద్దంచేస్తాడు మరియు ఆహారం వచ్చుటకు దేవుడు కారకుడవుతాడు.

నీవు ఏమి కలిగియుండనట్లైతే, ఈ రాత్రి ఉండటానికి స్దలం లేకపోతే

మరియు ఈ రోజు నీకు ఆహారం లేకపోతే ఇప్పుడే ప్రజలయొద్దకువెళ్ళుట ద్వారాను మరియు అడుగుట ద్వారాను ఇవ్వడం ప్రారంభించు:

"ఇక్కడెవరైనా రోగులున్నారా? ఇక్కడెవరైన బాధించబడుచున్నారా? ఇక్కడెవరైన దేవుని అవసరత కలిగియున్నారా?

ఇంటింటికి వెళ్ళడం ప్రారంభించు, స్వస్థత పరిచర్యచేయి, విడుదల, అవసరత కలిగిన ప్రజలకు ఆశీర్వాదం రోగిమీద చేతులుంచుట, మరియు ఈవిదంగా చెప్పుట, యేసుక్రీస్తు యొక్క అదికారము ద్వారా రోగములను, బలహీనతలను ఇప్పుడు ఈ శరీరంనుండి వదలిపొమ్మని ఆజ్ఞాపించుచున్నాను. స్వస్థతనొందు "ఎవరైనా బాదించదుతుంటే" అపవాదిని ఆజ్ఞాపించు మరియు యేసునామంలో వాడి బలమంతటిని వారినుండి విడిచిపొమ్మని. నిన్ను ప్రార్థించమని కోరిన వారందరికి దేవుని సహాయ మరియు ఆశీర్వాదాల గురించి ప్రార్థించు.

సిద్దపరచిన వాటికొరకు విశ్వాసంలో దేవుని వైపు నీవు చూస్తున్నట్లైతే మరియు ప్రజలను ఆశీర్వదించుటయు మరియు స్వస్థత పరిచర్యచేయుట ద్వారా ఇవ్వడం నీవు ప్రారంభించు.

సాదారణముగా ఆహార కొరత ఉన్న ప్రదేశంలో నీవు ఉన్నట్లయితే, ఆశ్రయ స్థలము లేక కరువుతో ఉన్న ప్రాంతము కాని అక్కడ కొంత ఆహారం ఆ ప్రాంతంలో సిద్ధంగా ఉంటే. తరువాత ఆహారం ఉన్న ఏ ప్రాంతానికైనా వెళ్ళి మీరు సజీవుడైన దేవుని బిడ్డలైయున్నారని వారికి చెప్పు మరియు ప్రార్థించి వారిమీద ఆశీర్వాదాలుండుటకు ఇష్టపడు. ఈ విదంగా ప్రార్థించు. తండ్రివైన దేవా ఈ కుటుంబాన్ని అన్నివిదాలుగా యేసునామంలో ఆశీర్వ దించమని నేనడుగుచున్నాను. ఆరోగ్యంతోను మరియు అభివృద్ధిలోను నీ వారికి (మూలముగా) కారకుడుగాఉండమని ప్రార్థించుచున్నాను. నేను కూడా అడుగుచున్నాను. వారిని ఆశీర్వదించుటకు మరియు వారికి కలిగియున్న



ఆహారాన్ని రెట్టింపు చేయమని. అక్కడెవరైన రోగముతో ఉన్నట్లైతే నీచేతులు వారిపై ఉంచి రోగమా వీరి శరీరములోనుండి పొమ్మని ఆజ్ఞాపించు. యేసునామంలో వారిని ఆశీర్వదించుటకును మరియు ప్రార్థించుటకును నిన్ను ఆహ్వానించినందుకు వారికి వందనములు చెప్పు. అప్పుడు వారినివదిలి వేరే ప్రాంతానికి వెళ్ళి వారు నీకేదియు ఇవ్వకపోతే, ఆహారము వంటిదిగాని లేక ఆరోజుకు ఉండటానికి కాని.

మీ ప్రాంతంలో ఎక్కడా ఆహారం లేకపోయినట్లయితే, అప్పుడు విశ్వాసంతో దేవుని వైపుచూడు. ఇశ్రాయేలు ప్రజలకు అరణ్యంలో ఆయన చేసినట్లు నీకొరకును చేయును. ఆయన యందు నమ్మికముంచి విశ్వాసముతో నడుచునట్లయితే ఆయన అద్భుతంగా ఆహారం సిద్దపరుస్తాడు (దీని అర్థం ఆహారంలేక బాదపడుచున్నావని కాదు దీనికి బదులు బైబిలు చెప్పుచున్న దానిని నీవు చెప్పాలి) దేవా ఆహారం పంపిస్తున్నందుకు నీకు వందనాలు. అప్పుడు ఆహారం తినడానికి సిద్ధపడినట్లైతే అన్ని సిద్దపరుచు. ఆహారం వస్తున్నట్టు ఎదురుచూడు! దేవుడు నిన్ను ఆహారము లేక బాదపడనివ్వడు.

నీవు కొరతను(లేమి) అంగీకరించినట్లైతే, నీవు దానిని కలిగియుంటావు. కాని ఆకాశపక్షుల వలె అంత విశ్వాసము నీవు కలిగియుంటే నీవు సంపాదించుకొనేంత వరకు నీ ఆహారం కొరకు నీవు చూస్తావు ఎందుకనగా దేవుడు నీ కొరకు సిద్దపరిచాడని నీకు తెలుసు. కనుక నిన్నటి రోజున నీవు ఎక్కడి పొందుకున్నావో అక్కడ కాకుండా వేరే క్రొత్త ప్రదేశమును చూడవలసి యున్నది. నిన్నటి రోజుకంటే ఈరోజు ఎక్కువసేపు చూడవలసి యుండవచ్చు. కాని అలా చూస్తునే ఉంటే నీవు పొందుకుంటావు.

నీకాహారమిమ్మని లేక సిద్ధపరచమని నీవు ప్రజలను అడగవద్దు. అడుక్కోకుండా సిద్ధపరచమని నీ యొక్క పరలోక తండ్రి యందు నమ్మక ముంచు. ఈ రోజుకి నీకివ్వడానికి ఆయన వేరే మార్గం కలిగియున్నాడు.

దేవుడు ఒక వ్యక్తిద్వారా పనిచేయవచ్చు లేక ఆయన గొప్ప అద్భుతం చేయవచ్చు. కాని ఎదోవిదంగా ఆయన నీకొరకు సమకూరుస్తాడు.

ఏదిఎలాఉన్న, ఎవరైన నీకు ఏదైన ఇస్తున్నప్పుడు గ్లాసుడు మంచి నీళ్ళు కూడా ప్రభువైన యేసుక్రీస్తు కొరకు మాత్రమే వారు చేస్తున్నారు వారు ఫలము పొందియున్నారు (మత్త 25:40, 10:40, 42)

**మార్కు 9:41**

41 మీరు క్రీస్తువారని నాపేరట మీకు గిన్నెడు నీళ్ళు తాగనిచ్చువాడు తనకు రావలసిన ఫలము పోగొట్టుకోడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

అడుక్కొనే వాడిలా నటించవద్దు. గుర్తుంచుకో నీవు దేవుని బిడ్డవని. ప్రజలు నీకు ఆహారము లేక వసతి కల్పించినట్లయితే మరియు నీవు దాని అవసరత ఉండి నిజాయితీగల కృతజ్ఞతలో దానిని అంగీకరించు. కాని ఒకవేళ నీవు యేసునామంలో వారికి పరిచర్యచేసినందుకు వారు చెల్లించ డానికి ప్రయత్నిస్తే పరిచర్యకు వెల లేదని వారికి తేటగాచెప్పు. దేవుని నుండి వచ్చే ప్రతీది ఉచితంగా ఇవ్వాలి. దేవుని యొక్క విషయాలు అమ్మడానికి కాదు. వెల చెల్లించనవసరం లేదని వారు అర్దంచేసుకొని కాని ఇంకా దానిని బహుమతిగా తీసుకోవాలని నిన్ను బలవంతం చేస్తే, కృతజ్ఞతతో దానిని అంగీకరించు మరియు వారిచ్చిన దానిని ఆశీర్వదించమని దేవునిని అడుగు.

ఎప్పుడైనా నీవు ఏమిచేయాలో తెలియకపోతే, సువార్తికుని పనిచేయి. యేసు గురించి సువార్తను ప్రజలకు చెప్పు. ఇంకా కోట్లమంది ప్రజలు దేవుడు వారికొరకు ఏమి చేసాడో అర్దంచేసుకోని వారున్నారు. నీవు దేవుని కొరకెల్లప్పుడు పనిచేయి. నీవు దేవుని పనిని చేస్తున్నట్లయితే, ఆయన తప్పనిసరిగా నీకు సహాయం చేస్తాడు.



**1కొరింధీ 9:7.14**

7 ఎవడైనను తన సొంత ఖర్చుపెట్టుకొని దండులో కొలువు చేయునా ద్రాక్షతోట వేసి దాని ఫలము తినని వాడెవడు మందను కాచి మంద పాలు త్రాగని వాడెవడు.

14 అలాగున సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించి యున్నాడు.

దీనిని ఏదో ఒకసారి చదివి మరచిపోవద్దు. దీనిని చదువుతూ చదువుతూ ఉండాలి (గట్టిగా). దీనిని ఇతరులకు బోధించు! దేవుని యందు నమ్మికయుంచు. ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు! ఇప్పుడే నీకు సహాయం చేయడానికి దేవుడిక్కడ ఉన్నాడు.

## తరువాత మాటలు

ఇక్కడ ఊహాత్మకమైన సంభాషణ ఉంది. నీవు చదివిన బోధన అంతటకు ఇది సారాంశము అని నేను నమ్ముచున్నాను.

పేదవాడు : "యేసు, పేదవానికి నీవు ఎలాంటి నిబంధనలు ఇస్తున్నావు"?

యేసుక్రీస్తు : "నా వలె పనిచేయి"

పేదవాడు : "అది ఎలా సాధ్యము"?

యేసుక్రీసు : "నీ శరీరమందు నేను నివసిస్తున్నాను"

పేదవాడు : నేను నిన్ను స్వీకరిస్తున్నాను యేసయ్యా, నాలోనికి రండి, నీ జీవితాన్ని నా శరీరంలో జీవించండి"

# బీదలకు సువార్త

రచయిత

**డీన్ వాల్** (U.S.A.)

అనువాదం

**పాస్టర్ సి.హెచ్. జాన్‌వెస్లీ**

(అమలాపురం)

ప్రచురణ :

**బ్రదర్ సి.హెచ్. అనీల్‌కుమార్**

(శాంతినగర్, కాకినాడ)

Contact:
E-mail: aneech3@gmail.com



# బీదలకు సువార్త

రచయిత

**డీన్ వాల్** (U.S.A.)

అనువాదం

**పాస్టర్ సి.హెచ్. జాన్‌వెస్లీ**

(అమలాపురం)

*Published by :*

**Bro. Ch. ANIL KUMAR**

Santhi Nagar, Kakinada.

Contact:
E-mail: aneech3@gmail.com